నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
మంగళవారం | 23 జూలై 2024 | www.navatelangana.com

ముమ్మరంగా వాహనాల తనిఖీలు



నవతెలంగాణ-మునిపల్లి

మాదకద్రవ్యాల రవాణాను పూర్తిగా నివారించేందుకు మండలంలోని బుదేరా వద్ద సోమవారం ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలాలతో తనిఖీలు నిర్వహించారు. గంజాయి, నార్కోటికి డ్రగ్, ఓపియం, అల్ప్రాజోలం వంటి మాదకద్రవ్యాలను రవాణాలపై ఉక్కు పాదం మోపెందుకుగాను జిల్లా ఎస్పీ రూపేష్ ఆదేశాల మేరకు బుదేరా చౌరస్తా వద్ద ముమ్మర తనిఖీలు చేపట్టారు. మాదకద్రవ్యాలు రవాణా చేయడం, గంజాయి పండించడం నేరమని, ఇకపై విస్తృత స్థాయిలో తనిఖీలు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని మునిపల్లి కొండాపూర్ వలయ అధికారి చంద్రయ్య, మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ ఆలాగ్తే అధికారి పోలీసులు పేర్కొన్నారు. అందులో భాగంగా స్నీ ఫర్ నార్కోటిక్, ఎక్స్ప్లోసివ్స్ నివృత్తి చేయగల ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలాలతో తనిఖీలు చేశారు.

హెూటల్లను తనిఖీ చేసిన అధికారులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘం పరిధిలో ఉన్న పలు హెూటల్లలో ఫుడ్ ఇన్స్పెక్టర్ తార్య నాయక్ ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు చేపట్టారు. తూప్రాన్ లో మొన్న జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటన సందర్భంగా ఫుడ్ పాయిజన్ అయినా హెూటల్‌తో పాటు, మండి హెూటల్, శుభం మెస్, గోల్డెన్ హెూటళ్లతో పాటు పట్టణంలోని వివిధ హెూటల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్ తౌర్య నాయక్, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, మేనేజర్ రఘువరన్‌లు తనిఖీలు చేపట్టారు. ఆహార నాణ్యతను పరిశీలించడంలో భాగంగా పలు హెూటళ్లలో తనిఖీలు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాల్కల్ ఆర్ఐ బదిలీ

నవతెలంగాణ-న్యాల్‌కల్ : మండల ఇన్‌చార్జ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఆర్ఐ) సిద్ధారెడ్డి నిమ్జ్ ఆఫీసుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నూతన ఆర్ఐగా శ్యామ్‌ను నియమించినట్లు సమాచారం.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-కోహిర్

మండలంలోని గ్రామాల్లో కొత్తగా పట్టాదారు పాస్‌బుక్కు వచ్చిన రైతులు.. గతేడాది నమోదు చేసుకోని రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ సూచించారు. 18 నుంచి 59 ఏండ్ల వయస్సున్న రైతులు ఆగస్టు 4వ తేదీలోగా వ్యవసాయ విస్తరణ అధికారులకు, ఏఈఓలకు గ్రామ రైతు వేదికల్లో దరఖాస్తులను అందజేయాలన్నారు. రైతు బీమా దరఖాస్తు పత్రం, కొత్త పాసుబుక్కు జిరాక్స్, రైతు ఆధార్‌కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను తీసుకువెళ్లాలన్నారు. ఆ పత్రాలను రైతు వేదిక ఏఈఓలకు ఇవ్వాలన్నారు. గతం బీమాకు సంబంధించి ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే.. ఈనెల 30వ తేదీ వరకు సరిచేసుకోవాలన్నారు.

మనూర్ ఎస్ఐకి సన్మానం

నవతెలంగాణ-మనూర్ : బదిలీపై వచ్చిన నూతన ఎస్ఐ రాజశేఖర్‌ను లక్ష్మణ్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో సోమవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని సమ స్యలపై దృష్టి పెట్టాలని కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవ ని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో మనూర్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్‌లో సర్వే



నవతెలంగాణ-సదాశివపేట

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)ఆధ్వర్యంలో సదాశివపేట ఎస్సీ బాలుర హాస్టల్‌లో సోమవారం సర్వే చేసి.. సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యార్థులకు మెనూ పెంచి సర్క్యులర్ ఇస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వెంటనే విద్యార్థుల మెనూ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ యేడు నోట్ పుస్తకలు, బెడ్ షీట్స్ రాలేవని వెంటనే ఇవ్వాల న్నారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని వేళలా వైద్యులను, మందులు అందుబాటులో ఉంచాలని హాస్టల్ లకు అవసరమైన సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి టీ.మల్లేశం, మండల కార్యదర్శి మహేష్, నాగరాజ్, పవన్, అశ్వక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ ఇప్పించలేదని డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య



నవతెలంగాణ-చేగుంట

తల్లిదండ్రులను సెల్ ఫోన్ కొనివ్వమని అడగ్గా ఫోను ఇప్పించనందుకు క్షణికావేశంలో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేగుంట మండలం రుక్మాపూర్‌లో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై బాలరాజ్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన రుచిత (18) మెదక్ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతుంది. చదువు కోసం రుక్మాపూర్ గ్రామం నుంచి మెదక్‌కు వెళ్లి రావడానికి ఇబ్బంది అవుతుందని, అక్కడే హాస్టల్లో ఉండి చదువుకుంటానని తల్లిదండ్రులకు తెలిపింది. దూరంగా ఉండటంతో తనకు మొబైలు ఇప్పించాలని తన తల్లిదండ్రులను కోరింది. తల్లిదండ్రులు డబ్బులు ఇబ్బంది ఉందని, కొన్ని రోజుల తర్వాత సెల్‌ఫోన్ కొనిస్తామని రుచితకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై రుచిత సోమవారం ఉదయం ఇంట్లో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై బాలరాజ్ తెలిపారు.

మద్యానికి డబ్బులు ఇవ్వలేదని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మద్యానికి డబ్బులు ఇవ్వలేదని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రం హవేలి ఘనపూర్‌లో సోమవారం చోటు చేసుకుంది. హవేలి ఘనపూర్ ఏఎస్ఐ రాజు తెలిపిన వివరాలు గ్రామానికి చెందిన మూగ మంగకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంగ కుమారుడు నాగరాజు (19) నాయనమ్మ లక్ష్మీ వద్ద ఉంచి వెళ్ళింది. నాగరాజు మద్యానికి బానిసై తిరుగుతుండేవాడు. ఈ క్రమంలో సోమవారం నాయనమ్మ లక్ష్మిని మద్యం తాగడానికి డబ్బులు అడిగాడు దీంతో ఆమె డబ్బులు లేవని చెప్పడంతో మనస్థాపానికి గురైన నాగరాజు ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పని ముగించుకుని వచ్చిన లక్ష్మి తలుపులు తీసి చూడగా ఉరి వేసుకుని ఉన్నాడు. తల్లి మంగ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ రాజు వివరించారు.

కారు ఆటో డి , పలువురు గాయాలు

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

కారు ఆటో ఢీకొని పలువురికి గాయాలు అయిన ఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామ శివారులో సోమవారం జరిగింది. ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మిరుదొడ్డి మండలం లక్ష్మీ నగర్ చెందిన పుట్ట బాలమల్లు తన భార్య మానస గాజులపల్లికి చెందిన మరొకరు లావణ్యలు కూరగాయల వ్యాపారం చేసుకునేందుకు సిద్దిపేటకు వచ్చారు. ఈ క్రమంలో వారి వ్యాపారం ముగించుకొని సాయంత్రం సమయంలో ప్యాసింజర్ ఆటోలో తిరిగి లక్ష్మీ నగర్ తిరిగి బయలుదేరారు. ఈ క్రమంలో ఇర్కోడ్ గ్రామం వద్దకు రాగానే సిద్దిపేటకు వస్తున్న షిఫ్టు కారు ఎదురుగా వచ్చి ఉన్న బాలమల్లు అతని భార్య మానస లావణ్యలు వెళ్తున్న ఆటోను ఢీకొట్టింది వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ ఫోన్ చేయగా అక్కడికి వచ్చిన అంబులెన్స్ సిబ్బంది హాస్పటల్ తరలించారు. అజాగ్రత్తతో కారు నడిపి ఘటనకు కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ లావణ్య భర్త కనకయ్య చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైతుబీమా 2024-25 కోసం దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-జహీరాబాద్ : కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన వారు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏడిఏ బిక్షపతి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు కుటుంబంలో యజమాని ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో రూ.5 లక్షల బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆరేండ్లుగా కొనసాగిస్తున్నదన్నారు. అందుకుగాను 2024-25 సంవత్సరానికి కొత్తగా భూమి పట్టా దారు పాసు పుస్తకం పొందిన రైతుల నుంచి దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. దరఖాస్తు చేసు కోవాలనుకునే వారు 28.06.2024 లోపు రిజిస్టర్ చేసు కొని ఉండాలని.. 18 నుంచి 59 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలన్నారు. ఆధార్‌కార్డ్ ప్రకారమే వయస్సును తీసు కోవడం జరుగుతుందన్నారు. ఎన్ని చోట్ల భూమి ఉన్నా ఒక ఊరిలో మాత్రమే బీమాకు అవకాశం ఉంటుం దన్నా రు. ఆగస్టు 5లోపే దరఖాస్తులను స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలన్నారు. ఇప్పుడు బీమా చేసుకోకపోతే ఏడాది వరకు బీమా చేసుకోవడానికి అవ కాశం ఉండదన్నారు. దరఖాస్తు ఫామ్, భూమి పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, పట్టాదారు ఆధార్‌కార్డ్ జిరాక్స్, మినీ ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకురావాలన్నారు. ఫోన్ నెంబర్, నామిని వివరాలు తప్పుగా నమోదు జరిగిన లేదా ఎంచు కున్న నామిని మరణించిన లేదా నామినిని మార్చుకో వాల నుకున్నా వెంటనే వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్ర దించి.. ఈనెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

- ఆశాలను రెగ్యులర్ చేయాలి
- సమస్యలు పరిష్కరించకుంటే కమిషనర్ ఆఫీస్ ముట్టడిస్తాం
- ఆశాల కలెక్టర్ ముట్టడిలో సీఐటీయూ జిల్లా నాయకులు
- సంగారెడ్డిలో సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.సాయిలు, సిద్దిపేటలో రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి, మెదక్‌లో జిల్లా కార్యదర్శి బి. బసవరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మల్లేశం, కోశాధికారి నర్సమ్మలు









నవతెలంగాణ-సంగారెడ్డి

ఆశా వర్కర్లకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని.. వారిని రెగ్యులర్ చేసి ఇతర సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్‌ల ఎదుట ఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. సిద్దిపేటలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల్ స్వామి, సంగారెడ్డిలో సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.సాయిలు, మెదక్‌లో సీఐటీయూ మెదక్ జిల్లా కార్యదర్శి బి. బసవరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.మల్లేశం, కోశాధికారి నర్సమ్మలు పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్లు గత 20 ఏండ్ల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్కీమ్‌లు పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నా. వారికి నేటికీ కనీస వేతనం రావడం లేదన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలను ఆద ుకొని అనేక సేవలందించి రాష్ట్రానికి పేరు తెచ్చిన ఘనత ఆశా వర్కర్లకే ఉందన్నారు. గత ప్రభుత్వం వేతనాలు పెంచలేదన్నారు. వెంటనే ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18,000 ఇవ్వాలన్నారు. ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమా ండ్ చేశారు.గత ప్రభుత్వ హామీని అమలు చేయాలని వేతనాలు రెగ్యులర్‌గా ఇవ్వాలని, ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లించాలని.. రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇస్తూ పారితోషకంలో సగం పెన్షన్ చెల్లించాలన్నారు. పని భారం తగ్గించాలని జాబ్‌చార్ట్ ఇవ్వాలని కోరారు. ఆశలకు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. ఆశా లతో తెప్పించే స్పూటమి డబ్బాలను రద్దు చేయాలని.. ఏఎంసీ టార్గెట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్ల సమస్యల కోసం చర్చించి వేతనాలు పెంచాలన్నారు. లేని యెడల కమిషనర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. సంగారెడ్డిలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు వరలక్ష్మి, నాయకులు గంగా, ప్రశాంతి, వీరమని, శశికళ, శశిరేఖ, సంగీత, లక్ష్మి, హైమావతి, యశోద, విట్టబయి, సువర్ణ, శిరీష, మౌనిక, తదితరులు పాల్గొన్నారు. సిద్దిపేటలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి గొడ్డు బర్ల భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ ఆశా వర్కర్లు భాగ్యలక్ష్మి, మంజుల,బాలమణి , నీరజ, లావణ్య,రజిత,శారద, వరలక్ష్మి, భారతి,సంతోష, చంద్రకళ, వెన్నెల, రేణుకబాబాయ్, స్వరూప, భారతీ,లత, వసుందర, శోభ, మణెమ్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు. మెదక్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సావిత్రి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

- మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ.2500 ఇవ్వాలి
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



నవతెలంగాణ-అమీన్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని భ్రమరాంబిక కాలనీలో సోమవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) కార్యకర్తల శిక్షణా తరగతులు జరిగాయి. ఈ తరగతులకు ముఖ్య అతిథిగా మల్లు లక్ష్మి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతినెల మహిళలకు రూ.2500/- వెంటనే ఇవ్వాలన్నారు. అన్ని పథకాలు మహిళల పేరుతోనే ఉన్న ప్పటికీ.. మహిళల సంక్షేమం ఎక్కడున్నదని ప్రశ్నించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, యువత వికాసం, రైతు భరోసా 6 గ్యారంటీలు అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి.. ఏడు నెలలు గడిచినా ఆ హామీల అమలు అతిగతి లేదన్నారు. మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు, గృహజ్యోతి అమలు జరిగిన వాటిలో అనేక సమస్యలు ఉన్నాయని.. దాంతో ముఖ్యంగా మహిళలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. వాటిని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంలో మహిళలకు ప్రతినెల రూ. 2500, రూ.500కు గ్యాస్ సిలిండర్, చేయూతలో వృద్ధులకు వితంతులకు రూ.4000 పెన్షన్లు ఇస్తామన్న హామీలు అమలు కావడం లేదనిన్నారు. వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. అలాగే దేశంలో మహిళలపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్న దేశ ప్రధాని నోరు మెదపడం లేదన్నారు. దాడులు, వేధింపులు నుంచి మహిళలకు రక్షణ కల్పించాల్సిన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలను సంఘటితం చేసి హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సునీత, కార్యదర్శి లలితా, ఐద్వా నాయకురాలు మల్లేశ్వరి,లావణ్య,భారతి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

వెనక నుంచి ఢీకొట్టి.. 3 కిలోమీటర్లు ఈడ్చుకెళ్లి

- ఆల్టో కారు బీభత్సంలో యువకుడు మృతి



నవతెలంగాణ-మునిపల్లి

బైక్‌పై వెళ్తున్న ఓ యువకుడిని వెనుక నుంచి వచ్చిన ఆల్టో కారు ఢీకొట్టి.. అలాగే మూడు కిలోమీటర్లు లాక్కెళ్లింది. దాంతో బైక్‌పై ఉన్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ భయానక ఘటన సంగారెడ్డి జిల్లామునిపల్లి మండలంలోని లింగంపల్లి గ్రామ శివారులో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా పెద్దమడి మండలం గట్ల ఖానాపూర్ తాండాకు చెందిన మెగావత్ వెంకటేష్ మియాపూర్‌లో ఉంటూ న్యాయవాద విద్యను అభ్యసిస్తున్నాడు. ఆదివారం అర్ధరాత్రి రెండు గంటల తర్వాత జహీరాబాద్ నుంచి మియాపూర్ వైపు బైక్‌పై వెంకటేష్ వస్తున్నాడు. ఈ క్రమంలో లింగంపల్లి వేవెయిట్ దాబా వద్ద వెనుక నుంచి వచ్చిన ఆల్టో కారు ఆయన బైక్‌ను ఢీకొట్టి.. మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కంకోల్ టోల్ ప్లాజా వరకు ఈడ్చుకెళ్ళింది. దాంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. కంకోల్ టోల్ ప్లాజా సిబ్బంది గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ ప్రమాదానికి కారణమైన ఆల్టో కారు డ్రైవర్‌ను శివపురి రాజకుమార్‌గా పోలీసులు గుర్తించారు. మృతుని తండ్రిఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు.

అక్రమంగా రసాయన జలాల విడుదల

- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని గడ్డపోతారం కాజిపల్లి పారిశ్రామిక ప్రాంతంలో రసాయన జలాలను అక్రమంగా విచ్చలవిడిగా వదులుతున్న పలు పరిశ్రమల యాజమాన్యాన్ని పీసీబీ అధికారులు సోమవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కాజిపల్లి జేఏసీ చైర్మన్ దండి రమాకాంత్ బృందం డయల్ 100 ద్వారా పీసీబీ సభ్య కార్యదర్శి, రామచంద్రపురం కాలుష్య నియంత్రణ మండలి బోర్డు అధికారులకు ఫిర్యాదు చేయగా.. అధికారులు వెంటనే స్పందించి దాడులు చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా దండి రమాకాంత్ మాట్లాడుతూ.. హెటిరో ల్యాబ్, మోడల్ ఇండస్ట్రీస్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ ప్రతినిధి శ్రీధర్ తదితరులపై అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. వారు వెంటే స్పందించి దాడులు చేశారన్నారు. కాగా కాజిపల్లి పరిసర ప్రాంతంలో కాలుష్య సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు విన్నవించారు. నేడు హైదరాబాద్లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశాన్ని నిర్వహించి.. కాజిపల్లి పరిసర ప్రాంతాల కాలుష్య సమస్య పరిష్కారం – రసాయన పరిశ్రమల విచ్చలవిడి వివిధ రసాయనాల పారబోత.. భూమి, వాయు కాలుష్యంతో ప్రజారోగ్యానికి పర్యావరణానికి కలుగుతున్న తీవ్రమైన విఘాతం అంశంపై ప్రత్యేకంగా వివరించనున్నట్టు తెలిపారు.

బెల్ట్ షాపులను నియంత్రించాలి

- మద్యాన్ని అక్రమంగా పంపిణీ చేస్తున్న వైన్స్‌షాప్ లైసెన్స్‌ను రద్దు చేయాలి
- అబ్కారీ కార్యాలయం ఎదుట డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-సంగారెడ్డి

గ్రామాలు, బస్తీల్లో బెల్ట్ షాపులను నియంత్రించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మద్యపాన నిషేధ ఆబ్కారీ శాఖ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పూర్తిస్థాయిలో బెల్ట్ షాపులను నియంత్రిస్తున్నామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రెస్‌మీట్‌లు పెట్టి పెట్టినా.. జిల్లాలో మాత్రం అమలు కావడం లేదన్నారు. కిరాణా షాపుల్లో, దాబాల్లో సైతం విచ్చలవిడిగా మద్యాన్ని విక్రయిస్తూ.. ప్రజారోగ్యాలను నాశనం చేస్తున్నారన్నారు. ఇష్టారీతిన ఎక్కడిపడితే అక్కడ మద్యం లభిస్తుండడంతో యువత తాగుడుకు బానిసై తమ భవిష్యత్‌తో పాటు.. కుటుంబాన్ని కూడా రోడ్డున పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా మద్యాన్ని పంపిణీ చేస్తున్న వైన్స్ షాపుల లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి, పటాన్చెరువు, సదాశివపేట, నారాయణఖేడ్, జహీరాబాద్, ఆందోల్, మునిపల్లి కొండాపూర్ ప్రాంతాల్లో బెల్ట్ షాపులను నియంత్రించాలన్నారు. బెల్ట్ షాపులను నిర్వహిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేయాలన్నారు. ఈ బెల్ట్‌షాపులకు సహకరిస్తున్న వైన్‌షాప్ యజమానుల పైన కూడా చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు శివ, సాయి, ప్రశాంత్, ప్రభు, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయిలోనే ప్రజావాణి

సమస్యల సత్వర పరిష్కారానికి మండల స్థాయిలోనే అధికారులు ప్రజావాణి నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇటీవలే ఆదేశాలు జారీ చేసిన విధితమే. ఈ క్రమంలో సోమవారం మండల కేంద్రంలోని కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించారు. అయితే గ్రామీణ ప్రజలకు ఈ కార్యక్రమం గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకపోవడంతో పలు మండలాల్లో ఒక్క వినతి కూడా అందలేదు.

నవతెలంగాణ-కంది

కంది మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో.. చెర్లగూడెం గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి తమ గ్రామా ప్రజల ధరణి సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. కంది, కాశీపూర్, కాలివేముల, సంగారెడ్డికి సంబంధించి ఒక్కొకటి మొత్తంగా నాలుగు ఫిర్యా దులు వచ్చిన్నట్టు చెప్పారు. ఒక్క ఫిర్యాదు సంగారెడ్డికి సంబంధించి కావడంతో సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయానికి పంపించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య,ఎంపీడీఓ, అధికారులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : వట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించేందుకు ప్రజావాణి ఏర్పాటు చేశారు.అగ్రికల్చర్, బ్యాంక్ అధికారులు, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, మండల విద్యాధికారి ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉండగా.. హాజరుకాకపోవడం గమనార్హం. కేవలం ఎంపీడీవో, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, అగ్రిక ల్చర్ ఏవో, ఇరిగేషన్ ఏఈ, అగ్రికల్చర్ విస్తీర్ణ అధికారి, మాత్రమే పా ల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒక్కరు కూడా ఫిర్యాదు చే యక పోవడం గమనార్హం.అయితే అధికారులు ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించకపోవడంతో.. ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

న్యాల్‌కల్ : మండల రెవెన్యూ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తంగా మూడు అర్జీలు వచ్చినట్టు డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి తెలిపారు. గంగ్వార్‌కు సంబంధించి 2, న్యామతాబాద్‌కు సంబంధించి 1 ఫిర్యాదు అందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఈజీఎస్ ఏపీఓ రంగారావు, ఇతర అధికారులు ఉన్నారు.

మునిపల్లి : మండల కేంద్రమైన ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 5 దరఖాస్తులు వచ్చినట్టు ఎంపీడీఓ డాక్టర్ హరినందన్‌రావు, తహసీల్దార్ తెన్‌మొళి తెలిపారు. అందులో 2 దరఖాస్తులు వితంతు పెన్షన్ల కోసం, 3 రెవెన్యూకు సంబంధించినవిగా చెప్పారు.









చిట్టోజిపల్లి రైతులకు పాసు బుక్కులు ఇవ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు ఏ మల్లేశం



నవ తెలంగాణ-మెదక్ టౌన్

చిటోజిపల్లి రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు చిట్టోజిపల్లి భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాకు మద్దతు తెలుపుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు ఏ మల్లేశం, జిల్లా కార్యదర్శి కే మల్లేశంలు మాట్లాడారు. చేగుంట మండలంలోని చిట్టోజి పల్లి రైతులు గత 80 సంవత్సరాల నుంచి చిటోజిపల్లి పల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 266/1 లో గల భూమిలో సాగు చేసుకుంటూ కాస్తులో ఉన్నారు. ఈ భూమి 1955 సంవత్సరం ఖాస్రా పహని ప్రకారం ప్రభుత్వ భూమిగా రికార్డ్‌లో ఉంది, కానీ నాటి దొరలు 1960లో గోల్కొండ వెంకట కిషన్ రావు దేశముఖ పేరు రికార్డులోకి వచ్చింది. ఈ భూమిని సీలింగ్ చట్టం ప్రకారం 1974 సంవత్సరంలో 278 ఎకరాల భూమిని పేదలకు పంచారు. అనంతరం 1993 సంవత్సరంలో భూధన యజ్ఞ బోర్డు ద్వారా 80 ఎకరాలు పట్టాలు ఇచ్చి పేదలకు పంపిణీ చేశారు. అనంతరం 2004లో మళ్లీ భూదాన బోర్డు ద్వారా 320 ఎకరాలు పేదలకు పంపిణీ చేశారు. ఇలా పలుమార్లు పేదలకు పంపిణీ చేసిన భూమిని కొంతమంది పెద్దలు ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో ఉన్న వెంకటేశ్వర దేవాలయానికి రిజిస్ట్రేషన్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. రిజిస్ట్రేషన్ ను ఆపాలని డిమాండ్ చేశారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం భూప్రక్షాళన పేరుతో కొంతమందికి పట్టా పాస్‌బుక్కులు ఇచ్చి కొంతమందికి ఇవ్వకుండా ఆపారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు పట్టాలు ఉన్న ప్రతి రైతుకు సర్వే చేసి సాదా బై నామ సర్టిఫికెట్లు ఉన్న రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ నాయకులు ఏం లక్ష్మీ నరసయ్య, ఎం శ్రీనివాస్, కే మల్లేశం, పరశురాం, ప్రశాంత్, రాజు, మున్నయ్య, యాదగిరి, లక్ష్మి మహేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
మంగళవారం | 23 జులై 2024 | www.navatelangana.com

ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-జహీరాబాద్

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదినాన్ని పురస్కరించుకొని బెంగుళూరులోని ఆయన నివాసంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గీతం స్కాలర్ వివేకానంద రాయంకికి పీహెచ్‌డీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని గణితశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వివేకానంద రాయంకికి డాక్టరేట్ అర్హత సాధించారు. 'ఇంటర్వెల్- వాల్యూడ్ వేరియేషనల్ ప్రోగ్రామింగ్ ప్రాబ్లమ్స్‌కు కొన్ని పరిష్కార విధానాలపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. వివేకానంద సిద్ధాంత వ్యాసం నిర్దిష్ట తరగతి నిరామం- విలువ గల వైవిధ్య సాక్షిక ప్రోగ్రామింగ్ సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన వినూత్న పద్ధతులను అందిస్తుందన్నారు. గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది రాయంకికిని అభినందించారు.



నక్షత్ర తాబేలు అటవీ శాఖ అధికారికి అప్పగింత

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణనికి చెందిన రాజు మార్కుంది అనే యువకుడికి మహబూబ్‌సాగర్ చెరువు నుంచి శివాజీనగర్‌లో గల తన నివాసం వద్ద అరుదైన జాతికి చెందిన నక్షత్ర తాబేలు దొరికింది. ఈ విషయన్ని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్రకు ఆ యువకుడు తెలియజేశాడు. ఆయన వెంటనే సంగారెడ్డి అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దాంతో సంగారెడ్డి ఫారెస్ట్ రేంజ్ అధికారి ఏ. వీరేంద్ర బాబు సమక్షంలో ఆ నక్షత్రా తాబేలును అటవీ శాఖ వారికి అప్పగించారు. సందర్భంగా ఫోరం అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. అరుదైన జాతికి చెందిన నక్షత్రా తాబేలును అధికారులు రక్షించి జంతు జాతులను , పర్యవరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండు రంగం, కార్యవర్గ సభ్యులు సాయి వరాల తదితరులు పాల్గొన్నారు.

పక్వానికి రాని లేత అల్లంతో తగ్గిన డిమాండ్

- నాసిరకం అల్లంపై ఇటీవలే మంత్రి దామోదరకు రైతుల ఫిర్యాదు
- సీఎం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి..
- అధికారులను హెచ్చరించిన సీఎం
- సమస్యపై స్పందించడంతో రైతుల హర్షం

నవతెలంగాణ-జహీరాబాద్



నాసిరకం అల్లంను మార్కెట్‌లోకి రానివ్వకుండా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి సంబంధింత అధికారులను హెచ్చరించి.. కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం పట్ల జహీరాబాద్ అల్లం రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం జహీరాబాద్ పట్టణంలోని మల్లికార్జున కిసాన్ మార్ట్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించి.. పలువురు రైతులు మాట్లాడారు. జహీరాబాద్ ప్రాంతంలోని ఎర్రనేలల్లో పండించిన అల్లానికి దేశవిదేశాల్లో మంచి డిమాండ్ ఉన్నది. అయితే హైదరాబాద్‌కు చెందిన కొందరు వ్యాపారులు ఇక్కడి డిమాండ్‌ను తగ్గించేందుకు నాసిరకమైన కేరళ లేత అల్లం దిగుమతిని మార్కెట్‌లో ప్రోత్సహించారన్నారు. దాంతో అల్లం దిగుబడి తగ్గిపోయిందన్నారు. డిమాండ్ తగ్గడంతో.. లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పండించిన నాణ్యమైన అల్లానికి సైతం గిట్టుబాటు ధరలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యత లేని తెల్ల అల్లన్ని రాష్ట్రంలో అమ్మకాలు చేస్తు, నాణ్యమైన అల్లం పంటను ఇతర దేశాలకు విక్రయిస్తూ వ్యాపారులు లాభాలు గడిస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ ఎన్.గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకుడు ఉజ్వల్ రెడ్డిల సహకారంతో జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహకు రైతులందరు కలిసి ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. మంత్రి వెంటనే స్పందించి సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వ్యవసాయ ఆధికారులను పిలిపించి హెచ్చరించారన్నారు. ప్రస్తుతం నాసిరకం అల్లం అమ్మకాలు నిలిచిపోయాయని హర్షం వ్యక్తం చేశారు. సమస్యపై వెంటనే స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి రాజ నర్సింహకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జహీరాబాద్ ప్రాంతంలో అత్యధికంగా అల్లం పంటను పండిస్తారని వారిని దృష్టిలో పెట్టుకోని ఇక్కడ ప్రభుత్వం కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం కల్పించా లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అల్లం రైతులు ధనశ్రీ శ్రీరాం, శ్రీనివాస్ రెడ్డి, పి.వేంకట్ రెడ్డి, సజ్జపూర్ రమేష్ రెడ్డి, ధనశ్రీ రవీందర్ రెడ్డి, రాజనేల్లి పాపిరెడ్డి, రంజోల్ నల్ల జగన్నాథ్ రెడ్డి, చౌల సంజీవరెడ్డి, మల్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.



బ్యాంకుల వద్ద బారులు

నవతెలంగాణ-మనూర్

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే రుణమాఫీ చేయడంతో.. లబ్ధిపొందిన రైతులు బ్యాంకులకు క్యూ కడుతున్నారు. మండల కేంద్రంలోని గ్రామీణ వికాస్ బ్యాంకుకు చుట్టు పక్కల రైతులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఉదయం నుంచే బ్యాంకు వద్ద బారులుతీరుతున్నారు. అయితే బ్యాంకు మేనేజర్‌కు తెలుగు రాకపోవడం.. రైతులకు హిందీ రాకపోవడంతో చాలామంది ఇబ్బంది పడుతున్నారు. మాఫీ అయిన డబ్బులు ఇవ్వడానికి నెలల తరబడి సమయం పడుతుందని బ్యాంకు అధికారులు చెబుతున్నట్టు రైతులు వాపోతున్నారు. మాఫీ డబ్బులు ఇప్పుడిస్తేనే.. వ్యవసాయ పనులకు ఉపయోగపడుతాయని విజ్ఞప్తి చేస్తున్నారు.



ప్రభుత్వ పాఠశాల గ్రాంట్ పై ఆడిట్

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల 2023-2024 గ్రాంట్స్‌కు సంబంధించి ఆడిట్ కార్యక్రమాన్ని పటాన్చెరువు పట్టణంలో సోమవారం అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి బృందం ఆడిటర్ అమర్, జిన్నారం మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి



నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ సీనియర్ జడ్జి రమేష్ అన్నారు. జిల్లా న్యాయ సేవాదికర సంస్థ, జిల్లా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యంలో మిషన్ శక్తి 100 రోజుల స్పెషల్ సంయుక్త అవగాహన కార్యక్రమాన్ని జహీరాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగ నిష్పత్తి సమానత్వం, భవిష్యత్తు ప్రణాళిక సూచనలను మరియు హెల్ప్ లైన్ నంబర్స్ వంటి అంశాలపై సీనియర్ జడ్జి రమేశ్ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించారు. ఎస్ఐ కాశీనాథ్ మాట్లాడుతూ.. సమాజంలో స్త్రీల ప్రాధాన్యం, అభ్యున్నతి, యువత జీవన నైపుణ్యాలు, విద్య, ఉద్యోగం, సైబర్ క్రైమ్, సోషల్‌మీడియా దుర్వినియోగం, మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి వివరించారు. జహీరాబాద్‌లోని తపస్య జూనియర్ కాలేజ్‌లో కూడా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సునిత బాయ్, మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, ప్రిన్సిపల్ సుమలత,విశాల, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

- మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు

నవతెలంగాణ-సంగారెడ్డి

గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులు అనేక రకాల పనులు చేస్తూ.. గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దుతున్న వారికి కనీస వేతన అందడం లేదన్నారు. రూ.9500 వేతనంతో వారు పనిచేస్తున్నా.. అవి కూడా నెలల తరబడి పెండింగ్‌లోనే పెడుతున్నారన్నారు. ఇలాగైతే వారి కుటుంబ పోషణ ఎలా గడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం రూ.150 కోట్లు విడుదల చేసినా.. నేటికీ కార్మికులకు వేతనాలు అందలేదన్నారు. వెంటనే వేతనాలు చెల్లించాలన్నారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని కోరారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని.. సబ్బులు, నూనెలు, రెగ్యులర్‌గా ఇవ్వాలన్నారు. కారోబర్, బిల్ కలెక్టర్లకు కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. గతేడాది సమ్మె చేస్తే అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఆ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య, దశరథ్, నాయకులు శంకర్, వెంకటయ్య, నగేష్, రాములు, లక్ష్మీ, యాదమ్మ, విట్టల్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.





పెండింగ్ బిల్లు చెల్లించాలని ఎంపీడీఓకు వినతి

నవతెలంగాణ-ఝరాసంగం

గత 20 నెలల నుంచి స్టేట్ ఫైనాన్స్ నిధులు రాక సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే నిధులను ఇప్పించాలని ఆయా గ్రామాల సర్పం చులు సోమవారం ఎంపీడీవో సుధాకర్‌కు వినతిపత్రం అందిం చారు. గ్రామాల్లో తాము అప్పులు చేసి పనులు పూర్తి చేసి వాటికి ఎంబి రికార్డ్స్ కూడా చేశామ న్నారు. అయినా తమకు నేటికీ బిల్లులు అందడం లేదని వినతిపత్రంలో పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, బీఆర్ఎ స్ మండలాధ్యక్షులు వెంకటేశం, సర్పం చులు అమర్జిత్, బసవరాజ్ పాటిల్, శివరాజ్ పాటిల్, ఉపసర్పంచ్లు మాణిక్ యాదవ్, శివశంకర్, నాయకులు క్రిష్ణ, బసవరాజ్, ఫారుక్‌పాటిల్, సంగారెడ్డి, నరసింహగౌడ్,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘాలకు ప్రభుత్వ భూమివ్వాలి

జిల్లా కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో ఉన్న కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘాలకు ఈత, తాటి చెట్ల పెంపకం కోసం జీవో నెంబర్ 560 ప్రకారం ప్రభుత్వ భూమి ఇవ్వాలని కోరుతూ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. జిల్లాలో అనేక గ్రామాల్లో ఈత చెట్లుతో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ.. వాటిని కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘాలకు కేటాయించకపోవడంతో వాటిల్లో ఉన్న ఈతచెట్లు నరికివేతకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భూములు సైతం కబ్జాలకు గురవుతున్నాయని ఆరోపించారు. ఆ భూములను కాపాడే విధంగా గీతా కార్మికులకు ఉపాధి కల్పించడం కోసం వెంటనే పరిశీలించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో 560 ప్రకారం ప్రతీ సొసైటీకి ఐదెకరాల పైన భూమి ఇవ్వాలని కోరారు. వనమహోత్సవంలో ఈత, తాటి మొక్కల పెంపకాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ వెంటనే స్పం దించి వనమహోత్సవంలో ఈత, తాటి మొక్కలను నాటాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ భూ ములు పరిశీలించి ఈత చెట్లు ఉన్న భూములను సొసైటీలకు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెం ట్, సంగారెడ్డి మండలాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా నాయకులు మైపాల్‌గౌడ్, రాజాగౌడ్, లింగంగౌడ్ పాల్గొన్నారు.





'మై ఆటో ఈజ్ సేఫ్' పై డ్రైవర్లకు అవగాహన

నవతెలంగాణ-జిన్నారం

'మై ఆటో ఇస్ సేఫ్' కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ నాగలక్ష్మి బృందం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. సురక్షితమైన ప్రయాణం కోసం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు వారు తెలిపారు. ప్రయాణీకుల పట్ల ఆటో డ్రైవర్ అనుచిత ప్రవర్తన లేదా వేధింపులకు పాల్పడితే సీటు వెనుక ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలన్నారు. తద్వారా ఆటో డ్రైవర్ గురించి సమాచారం తెలస్తుం దన్నారు. ఆ వివరాలు స్క్రీన్‌షాట్ తీసుకొని ఫిర్యాదును సమర్పించడం ద్వారా, ప్రయాణికులు తమ సమస్యలను తక్షణమే పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం మై ఆటో ఈజ్ సేఫ్ స్టిక్కర్లను డ్రైవర్లకు అందజేశారు.

జూనియర్ అసిస్టెంట్ బదిలీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఎంపీడీవో కార్యాలయంలో 10ఏండ్లుగా విధులు నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ జోషి జహీరాబాద్ అసద్ గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. కాగా ఆయన విధుల్లో ఉన్నప్పుడే మండలాభివృద్ధి కార్యాలయానికి ఎంప్లి వైర్, స్పీకర్, మైకులు ఆఫీస్ ఎదుట 2 సిమెంట్ బెంచ్‌లు తన సొంత నిధులతో అందజేశారు. ఆయన చేసిన సేవలను ప్రజా ప్రతినిధులు, ప్రజలు కొనియాడారు. ఆయన స్థానంలో ఝరాసంగం మండలానికి చెందిన జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

మున్సిపల్ సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించి.. పట్టణ ప్రజల మనలను పొందాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. స్థానిక కార్యాలయంలో బిల్ కలెక్టర్లు, సిబ్బందితో సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజూవారి కార్యక్రమాలను ఎక్కడికక్కడ మొబైల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. పన్నుల వసూలులో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సిబ్బందికి రోజువారీగా సమీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పని విధానంలో మార్పు రాకపోతే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై ఇప్పటికే జిల్లా అధికారులు పలు సూచనలను చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బోనాల ఏర్పాట్ల పరిశీలన..

జహీరాబాద్ పట్టణంలోని రంజోల్‌లో ఈనెల 23, 24 తేదీల్లో జరిగే గ్రామ దేవత బోనాల పండుగ సందంర్భంగా ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలతో పాటు దేవాలయాల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు.. కనీస ఏర్పాట్లు గురించి ఆరా తీశారు. రంజోల్ వాసులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాంట్రో ఇన్స్పెక్టర్ సంధ్యారాణి, రవీందర్ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లు జలమయం..

నవతెలంగాణ-వట్‌పల్లి


మండల కేంద్రంలోని గుంతల రోడ్లు చిరుజల్లులకే జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ రోడ్డు ఉందో.. ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగిస్తున్నారు. మూడ్రోజులుగా ఎడతెరిపి లేకుండా వానలు పడడంతో.. రోడ్లన్ని పూర్తిగా జలమ యమై చెరువులను తలపిస్తు న్నాయి. దాంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అల్లాదుర్గం చిలివేర బంగ్లా నుంచి రైకోడ్ మండల్ మహీబత్పూర్ వరకు మరీ ఘోర మైన పరిస్థితి ఉన్నది. రాయిపల్లి బ్రిడ్జి దాటిన తర్వాత సిరూర్ శివార ఎలో రోడ్డు మరమ్మత్తులు చేపట్టాల్సి ఉన్న ప్పటికీ.. అధికారులు నిర్లక్ష్యం వహి స్తున్నారని పలువురు మండిపడు తు న్నారు. ఇప్పటికైనా రోడ్లకు మరమ్మ తులు చేయాలని.. గుంతలు పూడ్చాలని కోరు తున్నారు.



విధుల్లో చేరిన నూతన సెక్రటరీలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

బదిలీపై వచ్చిన నూతన సెక్రటరీలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో కార్యాలయంలో గణేష్ పూర్-చంద్రశేఖర్, న్యామతబాద్-తిరుపతి మరింయపూర్ -శివానంద్‌తో పాటు ఎనిమిది మంది పంచాయతీ సెక్రెటరీలు ఆర్డర్ కాపీలతో బాధ్యతలు స్వీకరించినట్టు ఎంపీడీవో సురేష్ తెలిపారు.





శ్రీద వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పుల్కల్

మండల కేంద్రమైన పుల్కల్‌లో శ్రీధ హాస్పిటల్‌ను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు దుర్గారెడ్డి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల ప్రజలు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం పొందడానికి ఈ ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ ఆసుపత్రిలో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజా సేవే ధ్యేయంగా ఆసుపత్రి సిబ్బంది పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్, ఎమర్జెన్సీ ఫిజీషియన్ డాక్టర్ సరేష్ యాదవ్, ఆర్థోపెడిక్ డాక్టర్ కిరణ్ చావుల్, గైనాలజిస్ట్ డాక్టర్ సుస్మిత, గైనకాలజిస్ట్ డాక్టర్ హేమా బిందు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ యాదగిరి, బీఎంఎస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఏఐఎఫ్డిఎస్ జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య (ఏఐఎఫ్డిఎస్) జాతీయ జనరల్ బాడీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం నారాయణఖేడ్‌లో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్డిఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి టింకటి కుమార్ మాట్లాడుతూ.. చదువు.. పోరాడు.. సాధించు అనే నినాదంతో దేశ వ్యాప్తంగా ఏఐఎఫ్డిఎ స్ విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తోందన్నారు. 18 రాష్ట్రాల్లో బలమైన నిర్మాణం చేసుకునే దిశగా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జాతీయ జర్నల్ బాడీ సమావేశం జరగనున్నదన్నారు. కాబట్టి ఈ సమావేశాన్ని జయప్ర దం చేయాలన్నారు.కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ.. విద్యావ్యవస్థలో పలు మార్పులు చేస్తూ.. దేశ స్వతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన విప్లవకారుల చరిత్రలను పాఠ్యపుస్తకాలు నుంచి తొలగించి ఒదని గుర్తుచేశారు. ఎన్ఈపి-2020 ద్వారా బలవంతంగా మూఢనమ్మ కాలను ప్రేరేపించే విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువస్తు న్నదన్నారు. వాటిని వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, అరుణ్, రాజు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL JUINOR CIVIL JUDGE- CUM- ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS COURT JUDGE SANGAREDDY DISTRICT AT: SANGAREDDY

O.S.NO. 471 OF 2024

Between:
Mohammed Tayyab Ahmed& Another's ....Plaintiff

AND

Md.Afzal Khan & another ....Defendants

To,
To Whomsoever it may Concern. ....Defendant No. 2

Whereas the plaintiff have filed the above suit for Declaration to Declare the Plaintiff As Legal Heirs Of Late(RaeemaBeguam W/o MohdNisar Ahmed) against you vide. O.S.No.471 of 2024. You are hereby summoned to appear in this court, in person or by a pleader on 07-08-2024 at 10-30.A.M Including answer the same, failing which the matter will be decided ex-parte.

BY ORDER OF THE COURT
Middhinti Srinivas
Advocate
Sangareddy

IN THE COURT OF PRL DISTRICT JUDGE AT MEDAK

GW.OP 01 OF 2024

Between
Embari Ravi S/o:E.Narsimlu Aged about: 33years Occ: Agrl R/o: H.NO: 1-77/1 Chinnachinta Kunta Vg Narsapur Mandal Medak Dist ... Petitioner

AND

1. Manne Vishnu S/o: Manne Mogulaiah Age: 45 yrs Occ: Agrl,
2. Manne Balamani W/o: M.Vishnu Age: 43 yrs Occ: Household Both R/o: Devunipally Village, Hatnura Mandal, Sangareddy District. .. Defendants

To whom so every it may concern Take Notice that my client E.Ravi has filed G.W.O.P No: 1/2024 on the file of Prl District & Session Judge at Medak for custody of his childrens i.e Master Embari Reshwanth Teja 2.Kumari. Embari Sahasra the said case is posted on 30.7.2024 for apperance of the respondent and any other person having interest in the above case.

Therefore to whom so ever having any interest are right in the above case appear before the Hon'ble Prl District Court on 30.7.2024 in person are through pleader otherwise the matter will decided on merits.

Hence this Notice

(By order of the court)
K. RAJU NAIK (MALLB)
Advocate
Narsapur, Medak,
Cell: 9701891965

IN THE COURT OF HON'BLE IV ADDL DISTRICT JUDGE, SANGAREDDY DISTRICT AT: SANGAREDDY

O.S No. 159 OF 2019

Between:
Smt. PathlothManemma& others ..... Plaintiffs

AND

Sri TakurLambadi & others ....Defendants

SUMMONS

To
1. Smt. Manemma W/o. Late Narayana Reddy, Aged : 72 yrs, Occ: Agriculture
2.Sri. Malla Reddy S/o. Late Narayana Reddy, Aged : 48 yrs, Occ: Agriculture Both are residing at Kollur village, R.C Puram Mandal,Sangareddy Dist.
3.Smt. P. Punemma D/o. Late M. Narayana Reddy, W/o. P. Vishnu Vardhan Reddy, aged: 44 yrs, R/o. Venkatapuram Village, Sadasivapet Mandal,Sangareddy Dist.

Sir,

Please take Notice that, the Plaintiff has filed above for suit for partition and separate possession against the defendants in respect of Suit Schedule property. The Hon'ble Court has ordered to publish the summonson above named defendant i.e Defendant No.17, 19 & 22to be published in Nava Telangana Telugu Daily News Paper for his appearance on 26-07-2024 at 10:30 AM before the said Hon'ble Court. Hence, ifanyone has objection make it convenient to appear before the Hon'ble IV Addl. District Judge, at Sangareddyon the said date and time otherwise, the case will be decided on merits and on the material available, in your absence.

//By Orders of the Court//
B.SRINIVAS
ADVOCATE,
SANGAREDDY
Cell : 9618458785

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE - CUM - FAMILY JUDGE, SANGAREDDY DISTRICT. AT: SANGAREDDY

O.S.NO: 125 OF 2014

Between:
Smt. MuthangiKasturi & another .....Plaintiffs

And

Smt. M. Laxmamma& others .... Defendants

To
1. Smt. Ramadevi, W/o: A, ManikReddy, Aged: 49yrs, Occ: Housewife, R/o: Q.No: 3505, ODF Estate,Eddumailaram, Sangareddy District.
2. Smt. ShaikVarma, W/o: Susheel Kumar Varma,Aged:50yrs, Occ: Housewife, R/o: H.No:6-2-115/2, Shivajinagar, Sangareddy Town, Manda& District.

Please take notice that the above named plaintiffshave filed the above O.S. for partition for the mentioned schedule property. The above said matter stands posted to 30-07-2024calling for the filing of objections if any from the above mentioned parties who is the Defendant/respondent no. 17 & 18

Therefore, the general public or all concerned who have got any sort of claim or interest over the schedule described property be make it convenient to present before the Hon'bleIV Addl. district Judge, Sangareddy District at Sangareddy on 30-07-2024 with your objections if any at 10-30 A.M. either personally or through your Advocates. Failing which it will be treated as no claims or obje ctions for partitionand matter will be decided as per the material available on record. Hence this Notice.

(BY ORDER OF THE COURT)
M/s..LADE UDAY B.A., L.L.B
Advocate
Office:#4073, MIG-II,Vidyuthnagar,
RamachandrapuramMandal,
Sangareddy district,
Hyderabad, Telangana.

డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన ఎస్పీ

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ సబ్ డివిజనల్ ఆఫీస్‌ను మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సోమవారం సందర్శించారు. తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి, సిఐ రామకృష్ణ, తూప్రాన్ ఎస్సై శివానంద్‌తో పాటు తూప్రాన్ సబ్ డివిజనల్ సంబంధించిన ఎస్ఐలతో క్రైమ్ మీటింగ్‌పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేరాలను అరికట్టడంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కేసులను సత్వరంగా పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతల విషయంలో చాలా చురుకుగా పని చేయాలని, పట్టణంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో తూప్రాన్ సబ్ డివిజనల్ పోలీస్ పరిధిలోని ఎస్ఐలు, పోలీస్ అధికారులు హాజరయ్యారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



పెద్ద శంకరంపేట మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులపై సోమవారం ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాలలో మొక్కలు నాటి పనులను వెంటనే పూర్తి చేయాలని ఉపాధి హామీలో చేపట్టి వివిధ రకాల పనులపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు పాంపర్స్ పశువుల షెడ్డు తదితర పండ్ల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నవాజుద్దీన్, టిఏలు స్వాతి వినోద సిబ్బంది ఉపేందర్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడికి కుర్చీల పంపిణీ

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం రెడ్డిపల్లి కాలనీలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అంగన్వాడి సెంటర్‌కు కుర్చీలను పంపిణీ చేశారు. ఎస్‌వి మార్ట్ ప్రొప్రైటర్, లైన్స్ క్లబ్ మెంబర్ గోపి కుమారుడు సాత్విక్ జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెడ్డి పల్లి కాలనీలో అంగన్వాడి కేంద్రానికి కుర్చీలను ప్రధానం చేశారు. సెంటర్లో 26 మంది పిల్లలకు 26 కుర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా చైర్పర్సన్, క్లబ్ డైరెక్టర్ సుఖేందర్, అధ్యక్షులు బి.నాగరాజు, ప్రధాన కార్యదర్శి రామచంద్రం, వైస్ ప్రెసిడెంట్ రమేష్, అంగన్వాడి టీచర్ సురేఖ, కాలనీవాసులు మహేష్, జగతి, కారోబార్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

2,801 మంది రైతులకు లక్షలోపు రుణమాఫీ

మండల వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలంలోని 28 గ్రామాలలోని 2801 మంది రైతులకు లక్ష లోపు రుణమాఫీ వచ్చిందని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు భీమా పథకం కోసం రైతులు ధరకాస్తు చేసుకోవాలని, గత నెల 28వ తేది వరకు పట్టా పాస్ బుక్ పొందిన రైతులు రైతు భీమా పథకం కోసం ధరకాస్తు చేసుకోవాలన్నారు. దీనికి కావలసిన పత్రాలు, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు జత చేయాలన్నారు. ఈ పథకానికి ఖచ్చితంగా రైతు వచ్చి మాత్రమే ధరకాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు 4వ తేదీ వరకు రైతులు చేసుకోవాలని తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దాశరథి జయంతి

నవ తెలంగాణ-మెదక్ టౌన్



డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ పక్షాన దాశరథి జయం తిని ఘనంగా నిర్వహి ంచారు. ప్రిన్సిపాల్ డా.హుస్సేన్ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు దాశరథి సాహితీ సేవలను కొనియాడారు. డా. హుస్సేన్ మాట్లాడుతూ దాశరథి కవితా ఝరిని ఉద్యమ స్ఫూర్తిని గుర్తుకు తెచ్చారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా. వామనమూర్తి మాట్లాడుతూ నా తెలంగాణా కోటి రతనాల వీణ అని నినదించిన దాశరథి కవిత్వం పాఠకులకు ఎంతో చైతన్యాన్ని తెచ్చిపెట్టిందన్నారు. యం.వేణుగోపాల్ శర్మ మాట్లాడుతూ దాశరథి రచించిన మహాంధ్రోదయం , అగ్నిధార వంటివి అనిర్వచనీయములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, డా.దినకర్, డా.కిరణ్, విద్యార్థులు పాల్గొన్నా రు.

డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న బాలుడు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని కె వెంకటాపూర్ గ్రామానికి చెందిన బొమ్మ అరుణ్ (9)కు డెంగ్యూ వ్యాధి సోకడంతో చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారని గ్రామస్తులు తెలిపారు. దాదాపు సంవత్సర క్రితం అరుణ్ తండ్రి ప్రమాదకరమైన బీమారితో మృతి చెందాడని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అధికారులు పదేపదే చెప్తున్నారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ వ్యాధి ప్రమాదకరమైందని, ఈ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛమైన నీటిని వేడి చేసి చల్లారిన తర్వాత తాగాలన్నారు. మురికి నీటిని చెత్తను నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

నవతెలంగాణ-తూప్రాన్



బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేయాలని ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో తూప్రాన్ తహసిల్దార్ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. బిసి డిక్లరేషన్ ప్రకటించిన నేపథ్యంలో బీసీ కులగణన చేయడంలో జాప్యం జరగకుండా వెంటనే అమలు చేయాలని, సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు భూమన్న గారి జానకిరామ్ గౌడ్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు పోతరాజు నాగరాజ్, మధుసూదన్, సంపత్ గౌడ్, శంకర్, మాజీ మండల అధ్యక్షుడు సిద్ధిరాములు, యాదవ్, సిరిసిల్ల రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేటలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చానులతో అమ్మవారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ గా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త విగ్రహం వేణుగోపాల్ గౌడ్ దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కాగా మంగళవారం అమ్మవారికి బోనాల ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పేర్కొన్నారు. అధిక సంఖ్యలో బోనాల ఉత్సవాలు మహిళలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కళ్యాణ మహోత్సవాన్ని అధిక సంఖ్యలో మహిళలు పెద్దలు ప్రజలు తిలకించారు.

మాజీ మంత్రి తమ్మునికి నివాళులు

- బీజేపీ నాయకుడు చింతల అరుణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ- ములుగు



ఇటీవల స్వర్గస్తులైన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు గుడిమల్కాపూర్ మోండా మార్కెట్ మాజీ అధ్యక్షులు తలసాని శంకర్ యాదవ్ చిత్రపటానికి పూల మాలలతో గజ్వేల్ నియోజకవర్గం బీజేపీ సీనియర్ నాయకులు చింతల అరుణ్ కుమార్ రెడ్డి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులతో పాటు తలసాని సాయి కిరణ్ యాదవ్ పాల్గొన్నారు

పంచాయతీ కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

నవ తెలంగాణ-మెదక్ టౌన్

గ్రామపంచాయతీ కార్మికుల విడుదల చేసిన పెండింగ్ బిల్లుల వేతనాలు వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి. బసవరాజు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా గ్రామపంచాయతీ కార్మికులు చేసి కనీస వేతనాలు చెల్లిస్తాం అన్న హామీని అమలు చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లు, గుమ్మస్తాలను సహాయ కార్యదర్శిగా నియమించాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పంచాయతీ కార్మికులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు. పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలన్నారు. జీవో నెంబర్ వై ప్రకారం వారికి వేతనాలు చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 51 ని వెంటనే సవరించాలన్నారు. ఇది నివారణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం కల్పించాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ఎస్ఐపి ప్రమాద బీమా గ్రావిటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సౌకర్యాలు అన్నిటిని అమలు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అమలు చేయాలన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే జులై 30న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామన్నారు. కార్మిక సంఘాలను ఏకం చేసి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు కూడా వెళ్తామని సమ్మె కాలంలో ఏర్పడే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



ఇనాం భూములకు పట్టాలు ఇవ్వాలి

నవతెలంగాణ-మెదక్ టౌన్



ఇనాం భూములకు సర్టిఫికెట్లు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ (ఎం) మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఇనాం భూముల సమస్య అత్యధిక గ్రామాల్లో ఉందన్నారు. 90 శాతం గ్రామాలలో జిల్లా వ్యాప్తంగా ఈ సమస్య నెలకొన్న కుటుంబాలలో అనేక రకాల గొడవలకు దారి తీస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం భూ సర్వే పేరుతో కాస్తు కాలం పూర్తిగా రద్దు చేయడం వలన పాస్ పుస్తకాలు రాలేదన్నారు. కాస్తు కాలం తీసేయడం వలన కాస్తులో ఉన్న ఇనాంధారుల పేర్లు తొలగించబడ్డాయన్నారు. ఇప్పటి వరకు చేసుకున్న దరఖాస్తులు ఆర్డీవో కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలో రేగోడ్ మండలం నుంచి రేగోడ్, లింగంపల్లి, దోసపల్లి గ్రామాల నుండి తహసిల్దార్ ఆర్డీవో కి ఈ ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఇంకా అనేక గ్రామాలలో ధరఖాస్తు చేసుకోవాలని అవగాహన కూడా ఇనాం దారుల్లో లేదన్నారు. కావున ఇప్పటికే ఆర్డిఓ కార్యాలయాలకు ప్రతిపాదనలు వచ్చిన వారికి పట్టా సర్టిఫికెట్లు, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు. ఇతర మండలాల పరిధిలో ఇనాం భూములను గుర్తించి వారితో ధరఖాస్తులు తీసుకొని వారికి కూడా పట్టా సర్టిఫికెట్లు, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బసవరాజు, కె. మల్లేశం, కె. నర్సమ్మ, నాయకులు షౌకత్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులను కించ పరిచిన స్మిత సభర్వాల్‌పై చర్య తీసుకోవాలి

- వికలాంగులకు రిజర్వేషన్ అవసరం లేదని చెప్పే హక్కు ఆమెకు ఎక్కడిది

నవ తెలంగాణ-మెదక్ టౌన్



వికలాంగులను కించపరిచే విధంగా ట్విట్టర్‌లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ అధికారి స్మిత సభర్వాల్ పై చర్యలు తీసుకోవాలని, 2016 ఆర్‌పిడబ్ల్యూడి చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని ఎన్‌పీఆర్‌డీ అధ్యక్షులు బసవరాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్ ఇవ్వాలని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించడం ఆమె అవివేకానికి నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్టు తీర్పులు ఉన్నాయనే విషయం తెలియకుండా ఐఏఎస్ ఎలా అయ్యారన్నారు. ప్రతిభ ఎవ్వరి సొత్తు కాదు వికలాంగుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించిన స్మిత సభర్వాల్ వెంటనే వికలాంగులకు క్షమాపణ చెప్పాలన్నారు. స్మిత సభర్వాల్ అహంకార పూరితంగా ట్విట్టర్‌లో పోస్ట్ పెట్టారన్నారు. స్మిత సభర్వాల్ వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమె ప్రకటన వికలాంగుల హక్కుల చట్టం, 2016 యొక్క మార్గదర్శక సూత్రాలైన సమానత్వం, వివక్షకు వ్యతిరేకంగా ఉంది. వృత్తిలో విజయం సాధించిన వైకల్యాలున్న అనేక మంది సర్జన్లు ఉన్నారని పేర్కొన్నారు. వికలాంగులను కించపరిచే విధంగా పోస్ట్ చేసిన ఐఏఎస్ స్మిత సభర్వాల్‌పై చర్య తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు యశోద, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

- 136 ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్



ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలన్నారు. ఇతరుల మీద ఆధారపడరాదని సూచించారు. వివిధ ప్రజలు పెట్టుకున్న 136 అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు-18, ధరణి భూ సమస్యలు-36,, పింఛన్ల కొరకు-08, రుణమాఫీ-07, ఇతర సమస్యలు-67 ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తుల సమర్పించారు.

అంగన్వాడీలను అభివృద్ధికి కృషి చేయాలి

- ఐసీడీఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సీడీపీఓ హేమ భార్గవి

నవతెలంగాణ-కౌడిపల్లి



శిక్షణ పొందిన అంగన్వాడి టీచర్లు అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి కృషి చేయాలని ఐసీడీఎస్ నర్సాపూర్ ప్రాజెక్టు సీడీపీఓ హేమభార్గవి తెలిపారు. సోమవారం కౌడిపల్లిలో రైలాపూర్, భుజరంపేట్ అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేశారు. అనంతరం బుజరంపేట్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్స్‌కి శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాల గురించి తెలుసుకొని అంగన్వాడి సెంటర్లో నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య అందించాలని టీచర్లకు సూచించారు మూడు రోజుల పాటు జరిగిన శిక్షణలో నేర్పించిన అంశాలను అంగన్వాడి కేంద్రాల్లో అమలు చేస్తూ అంగన్వాడిలా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మూడు నుంచి ఆరేళ్ల పిల్లల సమగ్రాభివృద్ధి, సులభంగా వేగంగా జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఆట, పాటలతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించి విద్య నేర్పుతామని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆట, పాటలతో విద్యాబోధన చేయాలని సూచించారు. పిల్లల్లోని సృజనాత్మకతను వెలికి తీసి వారు అభివృద్ధికి కృషి చేయాన్నారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల ఐసీడీఎస్ సూపర్వైజర్లు శశికళ, లక్ష్మీ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో శిక్ష సప్తహ కార్యక్రమం



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా పాఠశాలల్లో సోమవారం శిక్ష సప్తః కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద శంకరంపేట లోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకటేశం పాల్గొని టిఎల్ఎం మేలాను పరిశీలించారు. బొమ్మల తయారీ నీటి సంరక్షణ పొదుపుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పాపన్నపేట

జాతీయ విద్యావిధానం ప్రారంభించి నాలుగేళ్ళ పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న 'శిక్ష సప్తాహ' కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగ్సానిపల్లి ఉన్నత పాఠశాలలో టిఎల్ఎం మేళా నిర్వహించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న సామాగ్రిని ఉపయోగించి అన్ని సబ్జెక్టుల్లో టిఎల్ఎం తయారు చేసి ప్రదర్శించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి నీలకంఠం పాల్గొని అన్ని ప్రదర్శనలను తిలకించి ఉపాధ్యాయులను అలాగే విద్యార్థులను ప్రోత్సహి ంచారు. ఈ టిఎల్ఎంలను ఉపయోగించుకొని తరగతి వారిగా కనీస సామర్థ్యాలు సాధించి మెరుగైన ఫలితాలు పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నజీరుద్దీన్, అశోక్ కుమార్, సిద్దేశ్వర్, ముజీబ్, రేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.



పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

- తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాజ్ సురేష్

నవతెలంగాణ-వెల్దుర్తి



మాసాయిపేట మండలం ఉన్నత పాఠశాలలో తపస్ ఆధ్వర్యంలో తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాజ్ సురేష్ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టీచర్ల బదిలీలలో బదిలీ అయిన రిలీవ్ కానీ ఎస్‌జిటిలను వెంటనే రిలీవ్ చేయాలని, పిఆర్సి నివేదిక తెప్పించి పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను ప్రకటించాలని జెడ్పి జిపిఎఫ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ రియంబర్స్మెంట్, సరెండర్ లీవ్, తదితర బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను (స్కావెంజర్) నియమించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో లోపు ఎస్‌జిటిలు అందరికీ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలన్నారు. అర్హత కలిగిన ఎస్జీటీ అందరికీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దుబాయ్స్ భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రెడ్డి ఎల్లం, చల్ల లక్ష్మణ్, రంగారెడ్డి ధర్మపురి, బాలమణి, శిరీష వాణి, భద్రయ్య, బ్రహ్మానందం, ఉపాధ్యాయుల బృందం ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-నిజాంపేట

భారతీయ జనతా రాష్ట్ర ఓబిసి మోర్చా పిలుపు మేరకు నిజాంపేట తహశీల్దార్ సురేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశామని ఓబీసీ జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయంలో మెమోరండంలు సమర్పించడం జరిగిందనీ .. కామారెడ్డి సభలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన బీసీ డిక్లరేషన్ అలాగే బీసీలకు ఇస్తానని చెప్పిన 40శాతం రిజర్వేషన్ అలాగే ,బీసీ కమిషన్, ఇలాంటివి ఎన్నో హామీలు బీసీలకు అమలు చేస్తానని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం గద్దెనెక్కి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంతవరకు బీసీలకు ఎటువంటి హామీ అమలు కాలేదు. బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని మెమోరండం ఇవ్వడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వెల్మలసిద్ధిరాములు , రాగి రాములు , నాయిని ప్రసాద్, రంజిత్ రెడ్డి ఆకుల రమేష్, బాజా అంజయ్య, భానుచందర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలి

- ప్రజావాణిలో కలెక్టర్ కు దరఖాస్తు

నవతెలంగాణ-నిజాంపేట



ప్రజావాణిలో సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు నిజాంపేట మండల రిపోర్టర్లకు ఇండ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే పట్టా సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ప్రస్తుత గవర్నమెంటు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఆదేశాలు ఇచ్చిన తర్వాత పట్టా సర్టిఫికెట్లు ఇస్తామన్నారు. నిజాంపేట నూతన మండలంగా ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా పనిచేస్తున్న పత్రికా రిపోర్టర్లకు వెంటనే ప్రభుత్వం స్పందించి ఇండ్ల స్థలాల పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని మండల రిపోర్టర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ రిపోర్టర్ బండారి చంద్రయ్య, భరత్ రెడ్డి (సాక్షి), జీడి చంద్రకాంత్ గౌడ్ (ఆంధ్రప్రభ), బండారి సిద్ధ రాములు (నమస్తే తెలంగాణ), వి6 స్వామి, ప్రజా పక్షం దుబాసి సంజీవ్, ఆంధ్రజ్యోతి మహమ్మద్అస్గర్, వార్త నవీన్ రెడ్డి, దిశ శ్రీకాంత్, కురుమ బాల్రాజ్, తదితరులు పాల్గొన్నారు.

కూడవెల్లి వాగులో నీటి ప్రవాహం



నవతెలంగాణ-తొగుట

గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి కూడవెల్లి వాగు నిండి నీటి ప్రవాహం ప్రారంభంతో చందాపూర్ మత్తడి పొర్లడం ప్రారంభమైందని స్థానికులు తెలిపారు. కూడవెల్లి వాగు పక్కన ఉండే రైతులు జాగ్రత్తగా తమ మోటార్లను, సాటర్లను వాగ ఒడ్డుకు చేర్చుకోవలని సూచిస్తున్నారు. కరెంటు వైర్లతో ప్రమాదాల బారిన పడకుండా రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు

రాజగోపాల్ పేట ఎస్ఐగా ఎండి. అసిఫ్

నవతెలంగాణ -నంగునూరు



రాజగోపాల్ పేట ఎస్ఐగా ఎండి అసిఫ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కరీంనగర్ కమిషనరేట్ నుంచి బదిలీపై రాజగోపాల్ పేటకు వచ్చారు. కాగా ఇక్కడ పనిచేసిన యు. భాస్కర్ రెడ్డి కరీంనగర్ కమీషనరేట్‌కు బదిలీపై వెళ్లారు. పోలీస్ సిబ్బంది, మాజీ ప్రజాప్రతి నిధులు వివిధ పార్టీల నాయకులు స్వాగతం పలికారు.

రిజర్వేషన్ పెంచి హామీని నిలబెట్టుకోవాలి

- తహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ -గజ్వేల్



ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను పెంచి 23శాతం నుంచి 42శాతం పెంచుతామని హామీ ఇచ్చింది దీనిని నిలబెట్టుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ బీజేపీ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్ అన్నారు. సోమవారం బీసీ కుల గణన పూర్తి చేసి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలల్లో పై కుల గణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చి కాంగ్రెస్ తప్పించుకుంటున్నన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ద్వారా రాష్ట్రంలో బీసీల ఓట్లు కాంగ్రెస్ దండుకుందని విమర్శించారు. బీసీ కమిషన్ నివేదికాదంగా రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని అందులో రిజర్వేషన్లు 42శాతం ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. అదేవిధంగా గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండో దశ గొర్రెల పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. రూ.2 లక్షలు లబ్దిదారుని అకౌంట్లో వేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దువ్వల రాజు యాదవ్, శశిధర్ రెడ్డి, కృష్ణ గౌడ్, తలారి రాజు, రమేష్, మధు, నరేష్, సురేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

కుక్కల బెడదతో స్కూల్ విద్యార్థుల, ప్రజల భయాందోళన

• పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ- మిరుదొడ్డి

గ్రామాల్లో వీధి కుక్కలు ఎక్కడికక్కడ విచ్చలవిడిగా తిరగుతుండటంతో స్కూల్ విద్యార్థులు, ప్రజలు భయాందోళన గురవుతున్నారు. మండల కేంద్రంలో విద్యార్థులు బడికి వెళ్లాలంటే కుక్కల భయానికి, బయటకు వెళ్లాలంటే విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డుపై వెళ్తున్న ప్రజలను కుక్కలు కరుస్తూనే ఉన్నాయి. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఎక్కువగా వీధి కుక్కలు వీరంగం చేయడంతో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో ప్రజలను కుక్కలు కరుస్తుంటే పట్టించుకోవడం లేదు. విషయంపై ఉన్నత అధికారులకు తెలిపిన పట్టించుకునే దాఖలాలు లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన ఒక చిన్నారి హైదరాబాదులో వీధి కుక్కల దాడితో మృతి చెందిన సంఘటన తెలిసిందే. ఇలాంటివి చోటు చేసుకోవడంతో గ్రామంలోని విద్యార్థులు స్కూలుకు వెళ్లాలంటే భయంతో గురవుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరారు.

ప్రతి ఇంటిలో ఐదు మొక్కలు నాటాలి

• మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్: ప్రతి ఇంటిలో ఐదు మొక్కలు నాటాలని గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న 18వ వార్డులో ఇంటింటికి వెళ్లి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్టు అమ్మతో సమానం, చెట్లు ప్రగతి మెట్లని పేర్కొన్నారు. మొక్కలు నాటి పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెట్లు ప్రగతికి మెట్లు అని అంతే కాకుండా పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. మొక్కలు నాటడం అందరూ అలవాటు చేసుకోవాలని చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఇప్పటికే లక్ష మొక్కలు నాటి హరితవనంగా తయారు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ యూత్ నాయకులు నేతి చిన్న సంతోష్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లేశం గౌడ్, వార్డు పెద్దలు తోట అమరేందర్రావు, రాజారాం, అయితే సత్యనారాయణ, రవీందర్, యాదగిరి, ప్రవీణ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను అవమానపరిచిన స్మితా సభర్వాల్ పై చర్యలు తీసుకోవాలి

• డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-మిరుదొడ్డి

తోటి మనుషులైన దివ్యాంగులకు సివిల్ సర్వీస్‌లో రిజర్వేషన్‌లు అవసరమా అని అవమానించిన ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ పై చర్యలు తీసుకొవాలని దళిత బహుజన ఫ్రంట్(డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. విమానయాన, వైద్య రంగంలో ఫిజికల్ పిట్ నెస్ లేని వారిని తీసుకుంటారా అని ప్రశ్నించడం తగదన్నారు. కేసిఆర్ ప్రభుత్వంలో వెలుగు వెలిగి ప్రస్తుత ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల మతి భ్రమించి ప్రచార్భాటానికి దిగడం అన్యాయమన్నారు. తాను సివిల్ సర్వీస్ కు పనికి రాదని ఆమెను తొలగించాలని డిమాండ్ చెశారు. అంతేకాకుండా ఆమె పై కేసు నమోదు చేయాలన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం దివ్యాంగులకు రిజర్వేషన్‌లు అమలు చెసిన విషయాన్ని గుర్తించ నిరాకరించడమంటె రాజ్యాంగం పట్ల తనకు గౌరవం లేకపోవడం తన కుల అహంకారానికి నిదర్శనమన్నారు. లక్షలాది మంది దివ్యాంగుల తమ ప్రతిభ సృజనాత్మకతతో ముందుకు పొతున్నావిషయాన్ని స్మితా మరువడం సిగ్గు చేటన్నారు.

రైతు రుణమాఫీ దేశానికే అదర్శం

• కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి



నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ దేశానికే అదర్శమని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాద్యాక్షులు చేబర్తి ర్యాకం యాదగిరి అన్నారు. సోమవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ జాతీయ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఆదేశాల మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీకి సీఎం శ్రీకారం చుట్టి రైతు బాంధవుడిగా నిలిచిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడత లక్షలోపు రుణాలను మాఫీ చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమన్నారు. రైతు శ్రేయస్సుయే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, అర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా చైతన్యం తెచ్చిన కవి దాశరథి

• ఎన్నవెల్లి రాజమౌళి



నవతెలంగాణ-సిద్దిపేట

నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ గొంతెత్తి పాడి తెలంగాణ ప్రజలలో చైతన్యం తెచ్చిన కవి దాశరథి కృష్ణమాచార్యులు అని జాతీయ సాహిత్య పరిషత్ సిద్దిపేట అధ్యక్షులు ఎన్నవెల్లి రాజమౌళి అన్నారు. దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా సిద్దిపేటలో దాశంథి చిత్రపటానికి పూలమాల వేసి బాలసాహిత్య రచయితలు ఉండ్రాళ్ళ రాజేశం, బస్వరాజ్ కుమార్‌లతో కలిసి మాట్లాడారు. వివిధ సాహితీ ప్రక్రియల రచనలతో పాటుగా సినిమా పాటలు కూడా రచించి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన కవి దాశరథి అని అన్నారు. నేటి నవ యువకవులు దాశరథి బాటలో సాగాలని అన్నారు.

వనం ప్రాణవాయువు

• కౌన్సిలర్ అత్తిలి శ్రీనివాస్



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో మొక్కలు నాటడం వాటిని పెంచడం వనం ప్రాణవాయువుగా ఉంటుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ అత్తిలి శ్రీనివాస్ అన్నారు. సోమవారం వార్డులో ఇంటింటికి తిరుగుతూ మున్సిపల్ సిబ్బందితో ప్రతి ఇంటికి ఐదు మొక్కలు అందించి పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. కాలుష్యం నివారణకు ఎంతో దోహదపడతాయని ఆయన ప్రజలకు వివరించారు. మొక్కలు ప్రతి ఒక్కరూ నాటి పెంచుకుంటేనే మన ఇంటి పరిశుభ్రత, పరిసరాలు శుభ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి గజ్వేల్ పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టినట్లు గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం హరితవనం పై ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. 12వ వార్డులో ప్రతి ఇంటికి అందిస్తున్నామని వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నందున మొక్కలు తొందరగా ఎదుగుతాయని పేర్కొన్నారు.

ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి నేరుగా జీతాలు ఇవ్వాలి

• ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు యాదగిరి



నవతెలంగాణ-సిద్దిపేట

ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి, నేరుగా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షు లు యాదగిరి ప్రభుత్వాన్ని కోరా రు. సోమవారం ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ గరీమ అగ్రవాలకు వినతి ప త్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ విధానము ద్వారా జీతాలు తీసుకోవడం వలన రూ. 5వేల నుంచి రూ.6 వేల వరకు నష్ట పోతున్నామని అన్నారు. కంటిన్యుషన్ జీవో, బడ్జెట్ ప్రతి ఏటా సమయానికి రావాలని, సమాన పనికి సమాన వేతనము చెల్లించాలని, తప్పనిసరిగా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రేపు ఏదైనా నోటిఫికేషన్లు వస్తే మాకు ఫస్ట్ వెయిటేజ్ ఇవ్వవాలని కోరారు. ప్రతి మహిళా ఉద్యోగులకు ప్రసూతి సంభంధించిన 6 నెలలు సెలవులు ప్రకటించాలని కోరారు. జరగబోయే అసె ంబ్లీ సమావేశాల్లో మాకు ప్రత్యేక బడ్జెట్ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాజమల్లు, రాజేష్, కపిల్, రవి, రామచందర్, అరుణ్ కుమార్, మహేందర్, రజిత, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ షాపులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

• మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్



నవతెలంగాణ-మద్దూరు

చికెన్ షాప్‌లు, హోటల్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ షాప్ యజమానులకు సూచించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని చికెన్ షాపులను హెూటళ్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చికెన్ సెంటర్‌లను, హెూటల్ పరిసరాలను పరిశీలించినట్లు తెలిపారు. పరిసరాలు ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని శుభ్రమైన నీటితో మాంసం ఉత్పత్తులను శుభ్రం చేయాలని తెలిపారు. ఈగలు, దోమలు వాలకుండా పరిసరాలు ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, నాణ్యమైన మాంసా ఉత్పత్తులను వినియోగదారులకు అందించాలని అన్నారు. వేడి వేడి ఆహార పదార్థాలు విక్రయించాలని, లేనియెడల ఫైన్ వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మొయినుద్దీన్, పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బతికించుకుందాం

• ప్రభుత్వ పాఠశాలలో సమస్యలుంటే తీర్చుకుందాం
• కలెక్టర్ మను చౌదరి





నవతెలంగాణ-గజ్వేల్/జగదేవ్‌పూర్

ప్రభుత్వ పాఠశాలను బతికించుకుందాం, సమస్యలుంటే పరిష్కరించుకుందామని, గ్రామంలో విద్యార్థులు అందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం అక్కారం, జగదేవ్‌పూర్ మండలం నిర్మల్ నగర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా విద్యా అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని పిలుపునిచ్చారు. జగదేవ్‌పూర్ మండలంలోని నిర్మల్ నగర్ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ సెంటర్, అలిరాజ్ పేట ప్రాథమిక పాఠశాల, జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, గజ్వేల్ మండలంలోని అక్కారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. 2015 నుంచి నిర్మల్ నగర్ ప్రాథమిక పాఠశాల, అలిరాజ్ పేట ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలు రాక మూతపడడంతో ఈ విద్యా ఏడాదిలో గ్రామాల్లో ప్రజలను ప్రోత్సాహించి పాఠశాలల్లో చేరేలా తల్లిదండ్రులను ఒప్పించినందుకు విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాలల్లో రెగ్యులర్ టీచర్ లేరని, అలాగే మరుగుదొడ్లు తాగునీటి వసతి కల్పించాలని, పాఠశాల ఆవరణ ప్రహరీ గోడ బాగుంది కాని కుక్కలు లోనికి పోకుండా పెద్ద గేట్ ని ఏర్పాటు చెయ్యాలని తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్‌ని కోరారు. సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నానని, అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అన్ని పాఠశాలల్లో వనమహెూత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కేజీబీవీ పాఠశాల తరగతి గదిలో విద్యార్థులకు గణితంలో గుణితాలకు సంబంధించిన సబ్జెక్ట్ ని బోధించారు. ఎదైనా సబ్జెక్ట్ నేర్చుకోవాలన్నారు. అనుకుంటే సబ్జెక్ట్ గుర్చి పూర్తి అవగాహన కలిగి ఉండి షార్ట్ కట్ మెథడ్‌లొ సమస్యలు పరిష్కరించేలా ఆలోచించాలన్నారు. లాంగ్వేజెస్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ రెగ్యులర్ గా మాట్లాడుతూ ఉంటేనే సబ్జెక్టులు వస్తాయని, తెలుగు మన మాతృభాష మనం రోజు ఇంట్లో బయట అందరూ అదే భాషను మాట్లాడటం వల్ల సులభంగా అర్థమవుతుందన్నారు. అలాగే హిందీ, ఇంగ్లీష్‌లలో కూడా పాఠశాల, ఆవరణంలో తరచూ మాట్లాడుతూ ఉంటే ఆ సబ్జెక్టులు కూడా సులభంగా అర్థం చేసుకోవడం, చదవడం మాట్లాడగలుగుతామని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారము భోజనం పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అక్కారం ప్రాథమిక పాఠశాలలో తరగతి గదిలో విద్యార్థులతో బోర్డు పై గణిత సమస్యలు పరిష్కరించినందుకు చప్పట్లు కోట్టి అభినందించారు. పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని భుజించారు. అలాగే విద్యార్థులు భోజనంలో కూరను కలుపుకొని తినేలా తెలపాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆహారం రుచికరమైనదిగా తయారీ చేసి పిల్లలు తప్పకుండా పూర్తిగా తినేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు, కేజీబీవీ మోడల్ స్కూల్ లాంటి అనేక పాఠశాలలు ఉన్నాయన్నారు. అన్ని పాఠశాలలో అన్ని రకాల వసతులు ఉన్నాయని తెలిపారు. పిల్లలు ప్రయివేట్ పాఠశాలల కాకుండా గవర్నమెంట్ పాఠశాలలో చేర్పించేందుకు



ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని అలాగే పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ప్రతి ఒక్క ఫెసిలిటీ అందించే విధంగా తయారు చేస్తున్నమన్నారు. పాఠశాలలో మంచి వాతావరణాన్ని తయారు చేయడానికి వివిధ పాఠశాలలను తరచు పర్యవేక్షణ చేస్తూ ఉంటానన్నారు. జిల్లాలో మూతపడిన పాఠశాలలు, తక్కువ విద్యార్థులు గల పాఠశాలల పై ఎక్కువ శ్రద్ధ తీసుకొని తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించేందుకు మోటివేషన్ కన్విన్స్ అయ్యేలా చేసే కార్యచరణ రూపొందించాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక ఆర్డీఓ బన్సీలాల్, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి, ఎంపీడీవో యాదగిరి, విద్యాశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దళిత, గిరిజనుల సమగ్ర అభివృద్ధిపై అసెంబ్లీలో చర్చించాలి

• డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-సిద్దిపేట

2024-25 ఆర్థిక ఏడాది బడ్జెట్‌లో ఎస్సీల జనాభా ప్రకారం నిధులు కేటాయించాలని, ఎన్నికలలో హామి ఇచ్చిన అంబేద్కర్ అభయ హస్తం తదితర పథకాల అమలు కోసం అసెంబ్లీలో చర్చించాలని, దళితుల సమగ్ర అభివృద్ధి పై అసెంబ్లీలో చర్చించాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సిద్దిపేటలో ప్రభుత్వానికి, ఎమ్మెల్యేలకు బహిరంగ లేఖను డీబీఎఫ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధుల కేటాయింపు చట్టం 2017 ప్రకారం దళితుల జనాభా 18 శాతం ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. దళితుల, గిరుజనుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణలను అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్‌ను పటిష్ఠ పర్చాలన్నారు. నిధులను కేటాయించి స్వయం ఉపాధి, ఆర్థిక మద్దతు పథకాలకు బ్యాంకు లింకెజిని తోలగించి అమలు చేయాలన్నారు. ఎస్సీ అభివృద్ధి శాఖకు, ఎస్సీ గురుకుల సొసైటిలకు తగినన్ని నిధులను కేటాయించాలన్నారు. చెవేళ్ళ డిక్లరేషన్ ప్రకారం దళితులకు ఇచ్చిన హామి ప్రకారం అంబేద్కర్ అభయ హస్థం పథకాన్ని అమలు చేసి, 12 లక్షల ఆర్థిక సహయాన్ని యుద్ధప్రాతిపదికన అందజేయాలన్నారు. గృహ జ్యోతి పథకం కింద 6 లక్షల మంది ఎస్సీ, ఎస్టీలకు ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వాలని కోరారు. ఎస్సీల రిజర్వేషన్‌లను 15 నుంచి 18 శాతానికి పెంచుతామనే హామిని నిలబెట్టుకొవాలన్నారు. ప్రభుత్వ ప్రొక్యూర్ మెంటు, అన్ని కాంట్రాక్టులలో ఎస్సీలకు 18 శాతం,ప్రయివేటు విద్యా సంస్థలలో, ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందే ప్రయివేటు కంపెనీలలో రిజర్వేషన్‌లను కల్పిస్తామనే హామి కి మార్గదర్శకాలను విడుదలచేయాలన్నారు. విద్యకు బడ్జెట్ లో 20 శాతం నిధులను కేటాయించాలని, విద్యా కమిషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ నూతన విద్యావిధానం ప్రకారం ప్రాథమిక పాఠశాలలను ఎత్తివేసే కుట్రలో బాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో మూడవ తరగతి వరకు పొడగింపును ఉపసంహరిం చుకొవాలన్నారు. పాఠశాల అవరణంలోనే అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చెయాలని, ప్రాథమిక పాఠశాలలో నర్సరీ, యూకేజీ, ఎల్ కేజీలను ప్రారంభించాలన్నారు. పెండింగ్ కాస్మొటిక్ చార్జీలను చెల్లించాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు స్వంత భవనాలను నిర్మించాలని కొరారు. రైతు భరోసా పథకాన్ని 5 ఎకరాలకు పరిమితం చేసి, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా పథకాలను అమలు చెయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్, దళిత నాయకులు జక్కుల రాజు లు పాల్గొన్నారు.

ఆగస్టు 4న గజ్వేల్ పద్మశాలి సంఘం ఎన్నికలు

• 23, 24 నామినేషన్ల స్వీకరణ





నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పద్మశాలి కుల సంఘం ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏటా నిర్వహిస్తామని, అలాగే ఈ ఏడాది ఆగస్టు 4న నిర్వహిస్తామని ఎన్నికల అధికారి తలకొక్కుల రాజు తెలిపారు. సోమవారం పద్మశాలి సంఘం భవనంలో సభ్యులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి సంఘంకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్టు తెలిపారు. ఆగస్టు 4న పద్మశాలి సంఘంకు అధ్యక్షుడికి, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 23, 24 నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేసి అదే రోజు అభ్యర్థుల ప్రకటనను విడుదల చేస్తామన్నారు. ఈనెల 25, 26న నామినేషన్ల ఉపసంహరణ సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని చెప్పారు. 26న సాయంత్రం పద్మశాలి సంఘం ఎన్నికల్లో ఉన్న అభ్యర్థులను పేర్లను ప్రకటిస్తామని తెలిపారు. ఈనెల 27 సాయంత్రం డమ్మీ బ్యాలెట్ పేపర్ను అందిస్తామని పేర్కొన్నారు. ఆగస్టు 4న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు వరకు ఓటింగ్ జరుగుతుందని సాయంత్రం నాలుగు గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని చెప్పారు. అదే సాయంత్రం గెలుపొందిన అభ్యర్థుల పేర్లను ప్రకటించడంతోపాటు అదేరోజు సాయంత్రం ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పద్మశాలి సంఘంలో పురుషుల ఓట్లు మాత్రమే 1565 ఉంటాయని చెప్పారు. ప్రతి సభ్యుడు ఎన్నికల్లో పాల్గొనేలా చూసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఎన్నికల కమిటి సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, తలకొక్కుల లక్ష్మణ్, తౌటి దేవదాస్, పాల్గొన్నారు.

ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

• ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి



నవతెలంగాణ -నంగునూరు

రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులను వేగవంతం చేస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నిర్మిస్తున్న పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ పనులను ఆయిల్ ఫెడ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీ, అన్ని వసతులతో కూడిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నర్మెటలో నిర్మిస్తున్నారన్నారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలో నూనె ఉత్పత్తి చేయడమే కాదని రిఫైనరీని పెట్టి ఫైనల్ ప్రొడక్ట్‌ను ఇక్కడ నుంచే నేరుగా మార్కెట్‌లోకి పంపిస్తారన్నారు. గత మూడేళ్ల కిందట ఆయిల్ పామ్ పంటను పెట్టిన రైతుల నుంచి గత నెల నుంచి పంట దిగుబడి వస్తుందన్నారు. రానున్న 4 నెలల్లో పంట ఉత్పత్తి ప్రారంభమౌతోందని, పంటను కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులు పండించిన ఆయిల్ ఫామ్‌కు సంబంధించిన రవాణా ఖర్చును వ్యవసాయ భూమి నుంచి నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వరకు ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీనే చెల్లిస్తుందన్నారు. దేశానికి ఏడాదికి కోటి టన్నుల ఫామాయిల్ అవసరముందని కానీ 3 లక్షల టన్నులే అందుబాటులో వుందన్నారు. మిగతాది



మలేషియా, ఇండోనేషియా వంటి ఇరత దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆ ఫైన కూడా మద్దతు ధర ఇస్తే ఇంకా కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ఇంపోర్ట్ డ్యూటీని తగ్గించడంతో విదేశాల నుంచి మన దేశానికి పెద్ద మొత్తంలో దిగుమతి అవుతుందన్నారు. దీంతో విదేశీ మరకద్రవ్యాన్ని కోల్పోతున్నామన్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే ఆయిల్‌పై సెస్ విధిస్తే మన రైతుల ఆయిల్ పామ్‌కు ధర పెరిగి లాభం చేకూరుతు ందన్నారు. ఫామాయిల్ రైతులు ఎవరు ఆందోళన చెందవ ద్దని కార్పొరేషన్ ఎప్పటికపుడు అందుబాటులో వుండి రైతుల సమస్యలు, అనుమానాలను తొలగిస్తామన్నారు. ఆయిల్ పామ్‌లో అంతర్ పంటగా నాటు కోళ్లు, ఇతర పంటలను వేసుకొని అధిక ఆదాయం పొందాలని రైతులకు సూచించారు.అనంతరం సిద్దిపేట దగ్గరలోని రంగనాయక సాగర్ ప్రాజెక్ట్ దగ్గర వున్న ఆయిల్ ఫాం నర్సరీని చైర్మన్ రాఘవరెడ్డి అధికారుతో కలిసి సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారులు, జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఆయిల్‌పామ్ జిల్లా అధికారి ఎస్.శంకర్, ఫ్యాక్టరీఇంచార్జి ప్రణీష్ పాల్గొన్నారు.

ప్రపంచ శాంతికి పల్లెటూరి యువకుడు



నవతెలంగాణ-మర్కుక్

ప్రపంచంలో ఉన్న పేద దేశాల శాంతి స్థాపన కోసం ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో పనిచేసే శాంతి సేనకు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన జవాన్ బొక్కి వెంకటేశ్ ఎంపీక కావడం చాలా అభినందనీయమని సిద్దిపేట జిల్లా బీజేపీ ఎక్స్ ఆర్మీ సెల్ కన్వీనర్ రిటైర్డ్ ఆర్మీ నీల చంద్రం అన్నారు. సోమవారం బొక్క వెంకటేశ్‌ను వారి తల్లిదండ్రులను వారి నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి రైతు కుటుంబానికి చెందిన బొక్కి లక్ష్మి ముత్యాలు దంపతుల చిన్న కుమారుడైన వెంకటేశ్ చిన్నప్పటి నుంచే ఆర్మీలో చేరి దేశ సేవ చేయాలనే బలమైన సంకల్పం ఉండేదన్నారు. దానికి అనుగుణంగానే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఆజాద్ డిఫెన్స్ అకాడమీ గజ్వేల్‌లో చేరి 18 ఏండ్లలోనే ఆర్మీలో ఎంపికయ్యారు. 201ఏడాదిలో ట్రెనింగ్ పూర్తి చేసుకున్న వెంకటేశ్ (19) మద్రాస్ రెజిమెంట్‌లో కార్యనియుక్తుడై ఉన్నాడు. ఈ మధ్యనే ఆర్మీలో అన్నిటికన్నా కష్టమైన రాష్ట్రీయ రైఫల్లో ఆంటీ టెర్రరిస్ట్ ఆపరేషన్‌లో పాల్గొని వచ్చిన వెంకటేశ్ ఆరు నెలలు తిరగకుండానే ఐక్యరాజ్యసమితి పరిధిలో పనిచేసే శాంతి సేనలో ఎంపిక కావడం సిద్దిపేట జిల్లాకే గర్వకారణమని నీల చంద్రం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ నాన్నల ఆశీర్వాదంతో యుఎన్ మిషన్‌లో భాగంగా లేబనాన్ దేశానికి వెళ్లి అక్కడ భారతదేశం యొక్క ప్రతిష్ఠ పెంపొందించే విధంగా పని చేసి రావాలని ఆకాంక్షించారు. గంజాయి మత్తు పదార్థాల, ప్రేమ పెళ్లిల పేరుతో యువత, వెంకటేశ్‌ను ఆదర్శంగా తీసుకొని తమ ఎంచుకున్న రంగాలలో ఉన్నతంగా రానించి భారతదేశ ప్రతిష్ఠత , గౌరవాన్ని పెంచాలని కోరారు. బొక్కి వెంకటేశ్ ను కలిసి అభినందించిన వారిలో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ మమ్మద్ షఫీ తదితరులున్నారు.

ఉన్నత పాఠశాలలో దాశరథి జయంతి వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ విముక్తి, పోరాటకవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సాహిత్య సభను నిర్వహించి దాశరథి సాహిత్య సేవలను స్మరించుకున్నారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కవి దాశరథి అని చెప్పారు. వారు స్వయంగా ఉద్యమంలో పాల్గొనుటయే కాక ఎన్నో రచనలు చేసి తెలంగాణ పోరాటంలో ప్రజలు పాల్గొనేటట్లు చేసిన చైతన్య మూర్తి అని కొనియాడారు. సామాజిక సమస్యలపై తమ కలంలు ఎక్కుపెట్టే ఇలాంటి కవులు అవసరం ఈనాడు ఎంతో అవసరమని అటువంటి మహాకవుల జయంతులు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో స్ఫూర్తి రగిలించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు దాశరథి గీతాలు, గేయాలు, పద్యాలు పాడి అలరించారు. జయంతి కార్యక్రమంలో భాగంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, గణేష్, ప్రభాకర్ రెడ్డి, కనకయ్య, మన్మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి ,అశోక్ కుమార్, అశోక్, త్రిమిక్రమశర్మ, సత్యనారాయణ, మంగ, భాగ్యలక్ష్మీ, పవన్, సీఆర్పీ రేణుక తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలో జూన్ 28వ తేదీ వరకు పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖఅధికారి డా.టి నాగేందర్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన గతంలో ఎవరైనా రైతు దరఖాస్తు చేసుకోకపోతే ఇప్పుడు చేసుకోవాలన్నారు. రైతు బీమాకు రైతు యొక్క పుట్టిన తేదీ 1965 ఆగస్టు 14 నుంచి 2006 ఆగస్టు 14 వరకు ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు ఫామ్, పట్టా పాస్ బుక్, ఆధార్, నామిని ఆధార్ జిరాక్స్ కాపీలు అవసరమని, అందుబాటులో ఉన్న ఏఈవోల వద్ద దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మర్కుక్, పాములపర్తి, దామరకుంట గ్రామాలలో ఏఈవోలు లేని కారణంగా అక్కడి రైతులు మండలంలోని రైతు వేదికలలో కార్యాలయంలోని దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకోవడానికి ఆగస్టు 5 చివరి తేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజని కాంత్, విష్ణు వర్ధన్, అశ్విని, తదితరులున్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

• కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్



నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవాలని అప్పుడే మానవాళికి మనుగడగా ఉంటుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మీ దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం వార్డు పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో లక్ష మొక్కలు నాటడంతో ఇప్పుడు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వనమాలిగా మారిందని పేర్కొన్నారు. ప్రతి ఏటా వర్షాకాలంలో మొక్కల పంపిణీ కార్యక్రమం విధిగా జరుగుతుందని ప్రజలు మొక్కలు నాటి కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని చెప్పారు. ప్రతి ఇంటిలో ఇంటిముందు మొక్కలు నాటుకుంటే ఆ ఇల్లు అహ్లాదకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజ్ఞాపూర్‌లోని మాజీ జెడ్పీ చైర్మెన్ కాంతారావు ఇంటి నుంచి మహతి వరకు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. మహిళలు మొక్కలు నాటే కార్యక్రమానికి ముందుకు వస్తున్నారని ప్రతి ఇంటిలో నాటుకోవాలని ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. మంచి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.

సీతాఫల వృక్ష సాగును సందర్శించిన డీఆర్డీఓ



నవతెలంగాణ-వర్గల్

వర్గల్ మండలంలోని శేర్‌పల్లి గ్రామంలో సీతాఫల వృక్ష సాగు చేస్తున్న వ్యవసాయ భూమిని హార్టికల్చర్ అధికారులతో కలిసి సిద్దిపేట జిల్లా డీఆర్డీఓ జయదేవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతాఫలవృక్ష తోటను సాగుచేస్తున్న బోయిని నగేష్‌ను అభినందించారు. వినూత్న పద్ధతిలో కొత్తరకం పండ్ల మొక్కలను సాగుచేస్తున్నందుకు, రైతులకు సబ్సిడీలో తోట సాగుకు కావలసిన బిందుసేద్య పద్ధతికి సంబంధించిన సామగ్రి అందేలా చూస్తామని రైతుకు హామీ ఇచ్చారు. ఔత్సాహిక రైతులు ఎవరైనా ఉంటే వారు కూడా డ్రాగన్ ఫ్రూట్స్, సీతాఫలం వంటి పండ్ల మొక్కలను సాగు చేసేవారికి నీటిపారుదలకు కావాల్సిన డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకై పూర్తి పరికరాలు, సామగ్రి సబ్సిడీలో అందేలా చూస్తాని అన్నారు. పండ్ల మొక్కలు సాగు చేస్తున్నవారికి రాయితీలు అందేలా చూస్తామన్నారు. ఈ సందర్భనలో వర్గల్ మండల ఎంపీడీఓ విజయలక్ష్మీ, ఉద్యానవన శాఖ అధికారులు, టీఏ, ఎఫ్ఏ, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలి

- హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్



నవతెలంగాణ-అక్కన్నపేట

ఆడపిల్లలు అని రంగాల్లో రాణించాలని, ఎక్కడికి వెళ్లినా ధైర్యంగా ఉండాలని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ అన్నారు. సోమవారం అక్కన్నపేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు ఎక్కువైపోయాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేస్తున్నారని అన్నారు. అలాగే కొంతమంది ఆడపిల్లల ఫోటోలను మార్ఫింగ్ చేసి వేధింపులకు గురి చేస్తున్నారని అలాంటి వాటి పట్ల ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే 1930 అనే నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరిత, పోలీస్ సిబ్బంది, తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ఉద్యోగులకు బదిలీలు సహజం

- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల



నవ తెలంగాణ - సిద్దిపేట

విధి నిర్వహణలో ఉద్యోగులకు బదిలీలు సహజమని మున్సిపల్ చైర్పర్సన్ మంజుల అన్నారు. సిద్దిపేట పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తూ బదిలీ పై వెళ్తున్న సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు సమావేశం సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. కమిషనర్ ప్రసన్న రాణి, వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజుతో కలసి ఆమె బదిలైన సిబ్బందికి పూల మాల వేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఉద్యోగులతో సత్సంబంధాలతో విధులు నిర్వహించి, ఉత్తమ పనితీరు కనబర్చి, వారికంటూ ప్రత్యేక స్థానం నిలుపుకున్నారన్నారు. బదిలీ ఐన మున్సిపల్‌లో సైతం తమకంటూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ కడవెర్గు రాజనర్సు, కౌన్సిల్ సభ్యులు మల్లికార్జున్, సద్ది నాగరాజు, కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ సయీద్, నాయకులు బందారం రాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటుకు భూమి పూజ



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి, మాలపల్లి, పొట్లపల్లి, వంగరామయ్యపల్లి గ్రామాలలో ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం సోమవారం కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క గ్రామానికి ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం రూ. 5 లక్షలతో ఏర్పాటు చేయనైనదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెన్నరాజు, హనుమాన్ల శ్రీకాంత్ రెడ్డి , రమేష్ నాయక్, కల్లపల్లి వెంకటస్వామి, కర్ర రవీందర్ రెడ్డి, బత్తుల మల్లికార్జున్, పంపరి సంపత్, పోలు నర్సయ్య, చేతవేణి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో జాతీయ పతాక స్వీకరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ జిల్లా క్యాబినెట్ సభ్యుడు డాక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథాన్ని కల్పించడానికి ఇలాంటి వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. అలాగే రక్తదాన శిబిరాలు, ఉచిత కంటి ఆపరేషన్‌లు, ప్లాస్టిక్ నిషేధం లాంటి సామాజిక అంశాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు లయన్స్‌క్లబ్ పలు కార్యక్రమాలను నిర్వహించి ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన గూడూరి హరిణి, తాజ్మీన్, ఉల్లెంగల అభిరామ్‌లకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యండి.మహమూద్, ఎస్.స్వప్న, కె.ఓదేలు, సద్గుణచారి, సంపత్‌కుమార్, రమేష్, హమీద్, దెవేందర్, రమణ, సురేష్‌కుమార్, కందాల రవీందర్, గీతాదేవి, రాజమౌళి, రేవోజు సదానందం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

- వ్యవసాయ శాఖ అధికారిణీ శేషశయన

నవతెలంగాణ-వర్గల్

ఈ ఏడాది కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చిన రైతులు, గత ఏడాది రైతు బీమా నమోదు చేసుకొనని రైతులు, రైతు బీమా కోసం నమోదు చేసుకోవాలని వర్గల్ మండల వ్యవసాయ శాఖ అధికారిని శేషశయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 18 నుంచి 59 ఏళ్ల వయస్సు వారు ఆగస్టు 4వ తేదీలోగా రైతులు తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు. దరఖాస్తు కోసం రైతు బీమా దరఖాస్తు ఫారం, పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు. రైతు బీమాలో తప్పుల సవరణకు ఈనెల 29 వరకు అవకాశం ఉందన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న రైతులు మళ్లీ చేయాల్సిన అవసరం లేదని సూచించారు.

రైతు సంక్షేమానికి కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- వ్యవసాయ అధికారి మల్లేశం



నవతెలంగాణ- మిరుదొడ్డి

రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయ అధికారి మల్లేశం అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 15 లోపు రూ. 2 లక్షల రుణమాఫీ డబ్బులు అర్హులైన రైతులందరి ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. మొదటి విడతగా మండలంలోని 3527 మంది రైతు ఖాతాలో రుణమాఫీ డబ్బులను ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. రూ. లక్ష లోపు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ డబ్బులు పడకపోతే మండలంలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ సెల్‌ను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చుని సూచించారు. రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మూడు విడతల్లో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు లోహిత్, నిర్మల పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పని చేస్తా

- ఎస్ఐ వి. రవికాంతా రావు



నవతెలంగాణ-తొగుట

శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పని చేస్తానని ఎస్ఐ వి.రవికాంతారావు అన్నారు. సోమవారం తొగుట నూతన ఎస్ఐగా వి.రవికాంతారావు బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ బి. లింగం బదిలీపై డీఐజీ ఆఫీసుకు వెళ్లగా ఆయన స్థానంలో సిద్దిపేట కమిషనర్ కార్యాలయంలో వీఆర్‌లో ఉన్న వి.రవికాంతరావు ఇక్కడికి బదిలీపై వచ్చా రు. అనంతరం నూతన ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమను సంప్రదించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పని చేస్తానని తెలిపినారు.

రైస్ మిల్లులో తనిఖీ నిర్వహించిన అధికారులు



నవతెలంగాణ-తొగుట

సోమవారం తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో గల శ్రీ శారదాంబ పారాబైలు రైస్ మిల్లులో తనిఖీ నిర్వహించారు. సేకరించిన ధాన్యం నిలువలు, రికార్డులను పరిశీలించారు. రైస్ మిల్లు యాజమానికి తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలో గజ్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి బన్సీలాల్, వర్గల్ తహసీల్దార్ బాలరాజు, స్థానిక తహసీల్దార్ శ్రీకాంత్, తొగుట ఎస్ఐ రవికాంతరావు, సివిల్ సప్లై డిటి స్వామి, ఆర్ఐ అశోక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్



నవతెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్

పప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా రెవెన్యూ అదనపు పాలనాధికారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి అర్జిదారుల నుంచి ఫిర్యాదులు ఆమె స్వీకరించారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామం ఏడిగడ్డ కిష్టాపూర్ గ్రామస్తులైన క్యాదరి నందయ్య, వై.బాల్ రెడ్డిలు ఆర్ఆర్ ప్యాకేజీ రాలేవని, తమకు త్వరితగతిన ఇప్పించాలని కోరారు. నందయ్యకు రూ.7.50 లక్షల, 400 గజాల ఇంటి స్థలం, భూమిలో చెట్లు ప్యాకేజీ, వై బాల్ రెడ్డికి రావాల్సిన 30 గుంటలకి నష్టపరిహారం రూ.58 లక్షల 8వేలు రాలేవని ఫిర్యాదు చేశారు. 121 మంది గ్రామస్తులకు గత ప్రభుత్వము తమ నమ్మించి మోసం చేసిందని వారు తెలిపారు. గ్రామంలో రకరకాల సమస్యలతోనే మాకు నష్టపరిహారాలు రాకుండా మోసపోయాం. దాదాపు గ్రామంలో 121 మందికి ఆర్ఆర్ కింద ప్యాకేజీ రూ.9 కోట్ల 7 లక్షల 50 వేలు, గ్రామస్తులకు 18 ఏళ్ల నిండిన వారికి మ్యారేజ్ ప్యాకేజీ కింద ఒక్కొక్కరికి రూ.5 లక్షల ఇస్తామన్నారు. 250 గజాల ప్లాట్లు ఇస్తామని 1 ఎకరానికి ధర 6 లక్షల లో చెల్లిస్తామని మా గ్రామస్తులకు ఇవ్వలేదు. 121 మంది గ్రామస్తులు మల్లన్న సాగర్ ముంపు బాధితులు నష్టపరిహారం ఇవ్వాలని ప్రజావాణిలో దరఖాస్తు పెట్టుకున్నారు. అదేవిధంగా ఉప్పల కాశీనాథం, ఉప్పల నాగరాజులు తమ సొంత భూమి సర్వే నంబర్ 326లో 3-09 గుంటలు భూమి మా పేరు పై ఉన్నదని, ఈ స్థలంలో కొంత భాగం రైస్ మిల్లు, కొంత వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నామని తెలిపారు. . అయితే 2024 జులై 06 తేదీన మా వ్యవసాయ బోరు విద్యుత్తు తొలగించి ఏఈ (అసిస్టెంట్ ఇంజనీర్) , లైన్మెన్ దుద్దెడ గ్రామస్తుడైన పెద్ద అంకుల్ శ్రీధర్‌కు అక్రమ కలెక్షన్ ఇచ్చారు. గత ప్రజావాణిలో 2024 జులై 8వ తేదీన ఫిర్యాదు చేయగా జిల్లా నుంచి డీఈ కలెక్షన్ తొలగించమని చెబితే తొలగించినారు. కానీ తిరిగి ఏఈ 204 జులై 20వ తేదీన తిరిగి మళ్లీ అక్రమ కలెక్షన్ ఇచ్చినారు. ఏఈ, లైన్మెన్లు కలసి మీ పని సమస్య మాట్లాడుకోమని బెదిరిస్తూ వార్నింగ్ ఇస్తున్నారని ఫిర్యాదు చేశారు. ప్రజావాణిలో ఏఈ పై చర్యలు తీసుకొని మాకు రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు పాలనాధికారి గరీమ అగర్వాల్ మాట్లాడుతూ గ్రామస్తులకు న్యాయం చేస్తామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు నేరుగా విన్నవించి పరిష్కరించుకోవడానికి అర్జిదారులు ఎంతో ఆశతో కార్యలయంకి వస్తారని వారందరికీ న్యాయం చేయడం అధికారులుగా మన కర్తవ్యం అని జిల్లా అధికారులకు తెలిపారు. అర్జిదారుల నుంచి తీసుకున్న ఫిర్యాదులు త్వరగా పరిష్కరించి నివేదిక అందించాలి. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇండ్లు, ఆసరా పింఛన్లు, ఇతరత్రా మొత్తం కలపి 30 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగ రాజమ్మ డీఆర్డీఏ పీడి జయదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యంలో రాజీపడని అదితి హాస్పిటల్

- తక్కువ ఖర్చుతో పెద్ద పెద్ద సర్జరీలు
- అతిధి ఆసుపత్రి తనకు తానే సాటి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

అత్యాధునిక సదుపాయాలతో ప్రజలకు అందుబాటులో అదితి హాస్పిటల్ ప్రజ్ఞాపూర్ హైదరాబాద్ రోడ్‌లో ఉంది. ఈ హాస్పిటల్‌లో వెన్నుముక ఆపరేషన్, నరాలకు సంబంధించిన వెరికోస్ ఆపరేషన్‌తో పాటు మోకాళ్ల మార్పిడి, కిడ్నీ సంబంధిత శస్త్ర చికిత్సలను అదితి హాస్పిటల్‌లో వైద్యం అందుబాటులో ఉంది. అదితి ఆసుపత్రిలో ఎంతో కీలకమైన ఆపరేషన్లు సైతం సీనియర్ వైద్యులతో నిర్వహిస్తారు. కిడ్నీలో రాళ్లు సహా ముత్రపిండాలకు సంబంధించిన అన్ని రకాల వైద్యం ఇప్పుడు అదితిలో ఆరోగ్య శ్రీ కార్డుతో ఉచితంగా అందుబాటులో ఉండటం విశేషం. యూరాలజీతో పాటు సాధారణ జబ్బులకు, నవజాత శిశువుల అత్యవసర వైద్యసేవలు ఈ హాస్పిటల్ లో చేస్తారు. మహిళలకు సంబంధించిన గైనకాలజీ విభాగాల్లో అదితి ఆసుపత్రి ఉచితంగా ఆరోగ్య శ్రీ ద్వారా ఖరీదైన వైద్యం అందిస్తోంది. విష జ్వరాలు ప్రబలకుండా గజ్వేల్, ప్రజ్ఞాపూర్ పరిసర గ్రామాల్లో సీనియర్ వైద్యులతో క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. సామాజిక బాధ్యతను చాటుకున్న అదితి ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉన్నాయని అదితి హాస్పిటల్ సీఎండీ నగేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మెరుగైన వైద్యానికి అతి తక్కువ సమయంలోనే కేరాఫ్ అడ్రస్‌గా మారిన అదితి ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ సేవలు మొదలయ్యాయి. ఈ సదవకాశాన్ని ప్రజలంతా వినియోగి ంచుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరారు.

- హైదరాబాదులో దొరికితే ప్రజ్ఞాపూర్ అదితిలో అందుబాటు.

హైదరాబాద్‌లో దొరికే కార్పొరేట్ వైద్యం ప్రజ్ఞాపూర్ అదితి హాస్పిటల్ దొరుకుతుంది. 60 కిలోమీటర్లు అత్యవసర వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లవలసిన అవసరం లేకుండా కార్పొరేట్ వైద్యం ప్రజ్ఞాపూర్ అదితి హాస్పిటల్‌లో గత ఏడాది నుంచి నిర్వహిస్తున్నారు. అన్ని రకాల వైద్య చికిత్సలు ప్రజ్ఞాపూర్ మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న అదితి హాస్పిటల్ డాక్టర్ సీఎం డీ నగేష్ కుమార్ గౌడ్ పర్యవేక్షణలో నడుస్తుంది. ఉచితంగా ఎన్నో రకాల ఆపరేషన్‌లు ఆరోగ్యశ్రీ ద్వారా హాస్పిటల్లో ప్రారంభమయ్యాయి. నిరుపేదలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి నిర్వహకులు కోరుతున్నారు.

దాశరథి ఆశయ సాధనకు కృషి చేయాలి

- జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రైతాంగా పోరాటాలకు, తొలి దశ తెలంగాణ ఉద్యమం, మలిదశ తెలంగాణ ఉద్యమాలకు దాశరథి చేసిన పోరాటాలు, రచనలే స్ఫూర్తి అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దాశరథి కృష్ణమాచార్యుల 99వ జయంతి ముగింపు వేడుకల సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, సామాజిక ఉద్యమకారులు, మేధావులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరలు, జమిందారులకు, నిజాంకు వెతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహిం చారన్నారు. మొదట కమ్యూనిస్ట్‌గా తరువాత కాంగ్రెస్‌లో నిజాంపై పోరాటం సాగించాడని తెలిపారు. " ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడ బానలమేంతో " అనే చైతన్య పాటలను, రుద్ర వీణ, తిమిరంతో సమరం అనే కవితలను రచించాడన్నారు. దాశరథి ఆశయ సాధ నకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, స్ఫూర్తి అధ్యక్షులు పందిళ్ల శంకర్, రచయిత వడ్డేపల్లి మల్లేశం, యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల ఐలేష్ యాదవ్, మాలమహానాడు రాష్ట్ర బాధ్యులు వెన్న రాజు, ఉపన్యాసకుడు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, అడ్వకేట్ పొన్నాల ఫ్రాన్సిస్, మైదాంశెట్టి వీరన్న, గడిపే కొమురయ్య, గడిపే బాలు, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, మాటేటి శ్రీనివాస్, ఆంజనేయులు, నాంపల్లి సమ్మయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

- ఓబీసీ మండల అధ్యక్షులు నామసాని స్వామి



నవతెలంగాణ- రాయపోల్

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి సభలో హామీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయకుండా కాలయాపన చేస్తు బీసీలను మోసం చేస్తున్నారని రాయపోల్ బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు నామసాని స్వామి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా రాష్ట్రంలోని బీసీలకు ఎన్నో హామీలు ఇచ్చారు. ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలలలోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుంచి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్, మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీకి సంబంధించి రూ.2 లక్షలు లబ్దిదారుని అకౌంట్ లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారు. బీసీ సబ్ ప్లాన్‌కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సమావేశంలోనే చట్టబద్ధమైన హెూదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారు. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదన్నారు. ప్రభుత్వం వెంటనే హామీలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల ఓబీసీ మోర్చ కార్యదర్శి బంటు చందు, కార్యవర్గ సభ్యులు శీను, నరసింహ చారి, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేయడం తగదు

- ఏర్పుల మహేష్



నవతెలంగాణ -కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై, బీఆర్ఎస్ పార్టీ పై అసత్య ఆరోపణలు చేయడం తగదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో మల్లికార్జున స్వామి దేవాలయం అని విధాలుగా అభివృద్ధి చెందిందనీ తెలిపారు. ఆదాయం లేని దేవాలయాలకు ధూపా దీప నైవేద్యం అనే పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిందని, ఆలయ అర్చకులకు గౌరవ వేతనం, నిత్య నివేదా ఖర్చులు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు. మల్లికార్జున స్వామి ఆలయ భూముల పరిరక్షణకై బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు 136 ఎకరాల భూమిని మల్లికార్జున స్వామి పేరు మీద రిజిష్టర్ చేసి పాస్ పుస్తకాలు ఆలయ అధికారులకు అందించారన్నారు. మల్లికార్జున స్వామి కల్యాణ మండపం, క్యూ కాంప్లెక్స్, ఎల్లమ్మ గుడి వద్ద రోడ్డు, తాగునీటి సౌకర్యం, మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీలతో ప్రభుత్వం ఏర్పాటు చేశారని పల్లా రాజేశ్వర్ రెడ్డి పై చౌకబారు విమర్శలు మానుకొని, ఇచ్చిన హామీలపై, అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. జనగామ నియోజకవర్గంలో బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తావులేదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లికార్జున స్వామి ఆలయంలో అవినీతికి పాల్పడితే దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుంది అని తెలిపారు. మండల బీఆర్ఎస్ నాయకులు సార్ల కిష్టయ్య, కొండ శ్రీధర్, ముత్యం పర్శరాములు గౌడ్, మందాల బాబు, చిగురుపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఐఏఎస్ స్మిత సబర్వాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంఘం సభ్యులు ఐలయ్య



నవ తెలంగాణ - మిరుదొడ్డి

దివ్యాంగులను కించపరిచే విధంగా మాట్లాడిన ఐఏఎస్ స్మిత సబర్వాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంఘం సభ్యులు ఐలయ్య డిమాండ్ చేశారు. మిడిదొడ్డి మండల కేంద్రంలో దివ్యాంగులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు సివిల్ సర్వీస్‌లో రిజర్వేషన్లు అవసరమా అంటూ స్మిత సబర్వాల్ వ్యంగ్యంగా మాట్లాడడం సరైనది కాదన్నారు. వెంటనే ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా స్మిత సబర్వాల్ వ్యవహరిస్తుందని విమర్శించారు. దివ్యాంగులను అగౌరవపరిచే విధంగా వ్యవరించిన అధికారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, ఎల్లారెడ్డి పలువురు పాల్గొన్నారు.

- ఎన్ఆర్‌పీడీ జిల్లా అధ్యక్షుడుసాజిద్

నవ తెలంగాణ -దుబ్బాక



కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో వికలాంగులకు రిజర్వేషన్ అవసరమే లేదంటూ ట్విట్టర్‌లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సబర్వాల్ పై 2016 ఆర్ పీడబ్ల్యూడీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఎన్ఆర్‌పీడీ జిల్లా అధ్యక్షుడు సాజిద్ డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బాకలోని సీఐటీయూ కార్యాలయంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియమకాల్లో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేయాలని కోర్టు తీర్పులు ఉన్నాయన్న విషయం ఆమెకు తెలియదా అని ప్రశ్నించారు. వికలాంగుల మనోభావాలు దెబ్బ తినేలా పోస్టులు పెట్టిన స్మిత పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ పీడీ ఉపాధ్యక్షుడు లక్ష్మీ నర్సయ్య పలువురున్నారు.

సంక్షేమ పథకాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్



నవతెలంగాణ- గజ్వేల్

సంక్షేమ ఫలాలు ప్రజలకు కాంగ్రెస్‌తోనే అందించడం సాధ్యమవుతుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ చంద్రబోస్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆగస్టు 15లోగా ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి మొదటి దశగా రూ.లక్ష రైతు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. మరో రెండు విడతల్లో రైతు రుణమాఫీ రూ.2 లక్షల మాఫీ అవుతుందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతో లాభం ఉందని పేర్కొన్నారు. రూ.500 గ్యాస్ పంపిణీ జరుగుతుందని, అదేవిధంగా 200 యూనిట్ల విద్యుత్ ప్రతి ఒక్కరికి అందుతుందని చెప్పారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి నాయకత్వంలో రానున్న కాలంలో గజ్వేల్ నియోజక వర్గంతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూ ర్, తూప్రాన్ మున్సిపాలిటీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. అభివృద్ధికి ప్రతి ప క్షాలు సహకరించాలని కోరారు. గజ్వేల్ అభివృద్ధి విషయ ంలో ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తీసుకపో యినట్లు అన్నారు. మిగిలిన అభివృద్ధి పనులు దశలవారీగా పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతం అవుతుందని పేర్కొన్నారు.

రోడ్డుపై చెత్త వేస్తే జరిమానా

- పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ



నవతెలంగాణ -నంగునూరు

రోడ్ల మీద చెత్త వేస్తే జరిమానా విధిస్తామని పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ హెచ్చరించారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో ఓ షాపు ముందు చెత్త వేసే నిర్వాహకుడుని పిలిచి జరిమానా వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. చికెన్, మటన్ విక్రయ దారులు వ్యర్థాలను ఇష్టమొచ్చినట్లు పడేయరాదని హెచ్చరించారు.

రైతు భరోసా ఎక్కడ

- రైతులను మరిచిన ప్రభుత్వం
- మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

వర్షకాలం ప్రారంభమై రైతులు పంటలు వేసి రెండు నెలలు గడుస్తున్నా, రైతు భరోసా ఎక్కడ అని, రైతు భరోసా ఇవ్వటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మర్కుక్ మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఇప్పలగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతుల్లో ఒకటో వంతు రైతులకు రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకోంటున్నరని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఇప్పటి వరకు రైతు భరోసా లేదని, పెంచే పెన్షన్ నిధులు తీసుకువచ్చి రుణమాఫీకి నిధులు బదిలీ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడానికి ముందు ఇచ్చిన హామీలు, కౌలు రైతుల పరిస్థితిని తాము అర్థం చేసుకున్నామని, కౌలు రైతుకు ఎకరాకు పెట్టుబడి రూ.15 వేల సాగకు ఇస్తామని కాంగ్రెస్ అగ్రనేతలతో చెప్పిన రేవంత్ రెడ్డి, ప్రభుత్వం అధికారం రాగానే చేతులు దులుపుకుందన్నారు. రైతులకు రూ.31 వేల కోట్ల రుణమాఫీ గాను కేవలం రూ.6వేల కోట్ల మాత్రమే చేశారన్నారు.

నూతన కార్యవర్గానికి సన్మానం



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట వాసవి క్లబ్ వనిత వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య భవనం ఎన్నికలలో గెలుపొందిన నూతన కార్యవర్గాన్ని సన్మానించినట్లు అధ్యక్షురాలు మర్యాల వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన పీఎస్టీ అయిత బాల రాజేశం, పోశెట్టి శ్రీకాంత్, గంప కృష్ణమూర్తి, రవి, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, అశోక్, వీరేశం, మాంకాల శ్రీనివాస్, గట్టు రవీందర్, కొమరవెల్లి బుచ్చయ్య, కూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హర్యానా గవర్నర్‌ను కలిసిన బీజేపీ నాయకులు.



నవతెలంగాణ - తూప్రాన్
హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను ఆయన స్వగృహంలో సోమవారం బిజెపి రాష్ట్ర నాయకులు వర్గంటి రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు యాదగిరి, సాయిబాబా, గడ్డం రవి లు బండారు దత్తాత్రేయను కలిసిన వారిలో ఉన్నారు.

28, 29 తేదీలలో బోనాల పండుగ

మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్



నవ తెలంగాణ - నర్సాపూర్
ఈనెల 28, 29 తేదీలలో నర్సాపూర్ పట్టణంలో ఈ నెల 28, 29వ తేదిలలో బోనాల పండగ జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ తెలిపారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నర్సాపూర్ పట్టణానికి చెందిన పెద్దలతో పండగ విషయమై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 28 ఆదివారం, 29 సోమవారం రెండు రోజులపాటు బోనాల పండుగ నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జైత్రం నాయక్, కౌన్సిలర్ సంఘసాని సురేష్, ఎరుకల యాదగిరి, నాయకులు పంబల్ల బిక్షపతి, బాల్ రెడ్డి, కుమ్మరి నాగేష్, ఎర్రగొల్ల రమేష్, గ్రామ పెద్దలు దండు దశరథ, కొండి దుర్గేష్, గుండం శంకర్, సర్వేశ్, కృష్ణ, మున్సిపల్ సిబ్బంది మురళి, పరశురాం రెడ్డి, శోభారాణి తదితరులు ఉన్నారు.

తిరుపతికి వెళ్లి వస్తానన్న వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ - తూప్రాన్
తూప్రాన్ పట్టణంలో మహల్దార్ సుధాకర్ అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు. తూప్రాన్ లో నివాసం ఉంటున్న మహల్దార్ సుధాకర్ (40) గత నెల 28 ఉదయం 10 గంటలకు తిరుపతికి వెళ్లి అక్కడ నుంచి విజయవాడ వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. తిరుపతికి వెళ్లిన సుధాకర్ ఇప్పటివరకు తిరిగి తూప్రానికి తిరిగి రాలేదు. సుధాకర్ ప్రతిరోజు విపరీతంగా త్రాగి ఏ పని చేయకుండా సంసార విషయంలో భార్యతో ఎప్పటికీ గొడవ పడేవాడు. పలుమార్లు కుల పెద్దల సమక్షంలో మాట్లాడిన అతనిలో మార్పు రాలేదు.సుధాకర్ ఇప్పటివరకు ఫోన్ వాడకపోవడం వలన ఆచూకీ ఇప్పటివరకు కుటుంబ సభ్యులకు తెలియలేదు. బంధువుల వద్ద,చుట్టుప్రక్కల ప్రాంతాలలో వెతకడం వల్ల దరఖాస్తు ఇవ్వడానికి ఆలస్యమైందని తప్పిపోయిన సుధాకర్ భార్య మహల్దార్ శోభ తెలిపారు. సుధాకర్ భార్య శోభ ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసుగా నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివానంద తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని కలిసిన సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా రవీందర్ నియమితులయ్యారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎన్. సి రాజమౌళి ని మర్యాద పూర్వకంగా కలిశారు. పట్టణ అభివృద్ధి కోసం అనునిత్యం పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఏ అవసరం ఉన్న తనను నేరుగా సంప్రదించవచ్చన్నారు. అందరితో మమేకమై స్నేహ భాగంగా ఉంటూ పట్టణ అభివృద్ధికి పని చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, బొగ్గుల చందు, శ్యామల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలి

ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చాలి
వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ పథకాల పనుల పురోగతి పై సమీక్ష
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్
ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశపు హాలులో ప్రజావాణి నిర్వహించిన అనంతరం వివిధ శాఖల అధికారులతో చేపట్టిన పనులు, పురోగతి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కారం జిల్లా అధికారులు సంబంధిత శాఖల పనితీరు రివ్యూలు నిర్వహించారు. క్షేత్రస్థాయి పర్యటనలు, డెంగ్యూ మలేరియా వ్యాధులు సాగకుండా ప్రజలను రక్షించడం, వన మహోత్సవ కార్యక్రమం, మహిళా శక్తి పథకం, మన ఊరు మనబడి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఎడ్యుకేషన్, వాటర్ సప్లై శానిటేషన్ తదితర అంశాలు మౌలిక సదుపాయాలు కల్పన, శాఖాపరమై అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో సమస్యను పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యటించి లోటుపాట్లను సవరించుకొని ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు డెంగ్యూ మలేరియా ప్రజలకు సోకకుండా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ఇందుకుగాను ఆశ ఏఎన్ఎం, పంచాయతీ సెక్రెటరీ నిబద్ధతతో పనిచేయాలన్నారు. వనమహోత్సవ కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుందని లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. మహిళా శక్తి పథకం పగడ్బందీగా అమలు చేయాలని చెప్పారు. మన ఊరు మనబడి కార్యక్రమాల ద్వారా చేపట్టిన పనులు పూర్తి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ సంబంధించి స్థల పరిశీలన సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా విషయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు నూరు శాతం అందించినప్పుడే ఉత్తమ పాలన అందించిన వారమవుతామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, డీఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, సంబంధిత వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

25న ప్రభుత్వ వైద్యశాలలో ఇంటర్వ్యూల నిర్వహణ
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్
మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలలో గౌరవ వేతన కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రొఫెసర్లు-25, అసోసియేట్ ప్రొఫెసర్లు-28, అసిస్టెంట్ ప్రొఫెసర్లు-56 భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రవీంద్ర కుమార్‌లు తెలిపారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పోస్ట్‌కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎండి, డిఎన్బి, పీజీ డిగ్రీలో సాధించిన మార్కులు ట్యూటర్ పోస్టులకు ఎంబీబీఎస్‌లో సాధించిన మార్కులు అర్హత పరీక్షలో 50 శాతం మార్కులు పరిగణలోకి తీసుకుంటామని ఆర్ఓఆర్‌ను అనుసరిస్తారని తెలిపారు. ట్యూటర్ సీనియర్ రెసిడెంట్ పోస్టులకు దరఖాస్తుదారుడి వయసు 45 ఏళ్లలోపు ఉండాలన్నారు. స్థానికేతర అభ్యర్థుల కంటే స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రొఫెసర్ల వేతనం నెలకు రూ.1.90లక్షలు ఉంటుందని, అసోసియేట్ ప్రొఫెసర్ల వేతనం- నెలకు రూ.1,50లక్షలు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల వేతనం నెలకు రూ.1.25 లక్షలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెదక్ జిల్లా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం ఆధీనంలో పనిచేయడానికి గౌరవ వేతనం ప్రాతిపదికన ప్రొఫెసర్లు అసోసియేట్ ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు పోస్టులు నియామకం చేస్తున్నట్లు తెలిపారు. స్థానికేతర అభ్యర్థుల కంటే స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. బయటి రాష్ట్ర అభ్యర్థుల తమ నియామకాన్ని ధ్రువీకరించడానికి ఎంపికైన వారం రోజుల్లోగా తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ నుంచి తమ అర్హతను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఒరిజినల్



అకాడమిక్ సర్టిఫికెట్లు పాస్పోర్ట్ సైజ్ ఫోటో రెండు సెట్లు అకాడమిక్ సర్టిఫికెట్ల ఫోటో కాపీలతో ఈ నెల 25వ తేది ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మెదక్ జిల్లా ప్రభుత్వాస్పత్రిలోని పర్యవేక్షక ఛాంబర్లో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అదనపు ఎస్.పి



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్
ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం జిల్లా అదరపు ఎస్పి (అడ్మిన్) మహేందర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ ఎస్.మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య పరిష్కారానికి ఆదేశించారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరిస్తున్నామన్నారు. జిల్లాలో అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు పాల్పడుతున్న విషయాలు ఎవరి దృష్టికి వచ్చినా పోలీసు అధికారులకుగాన, పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 కి ఫోన్ సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. జిల్లా ప్రజల సమస్యల నివారించడానికి వారి సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు.

కబ్జాకు గురవుతున్న మల్లన్న ఆలయ భూములను రక్షించాలి



నవతెలంగాణ - కొమురవెల్లి
కొమురవెల్లి మల్లన్న ఆలయ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని సర్వే నిర్వహించి ప్రహరీ గోడల నిర్మాణం చేసి వాటిని రక్షించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి మండల అధ్యక్షులు బూరుగోజు నాగరాజు అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా వచ్చిన రాష్ట్ర యువమోర్చ ప్రధాన కార్యదర్శి శ్రీ బొంగోని సురేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ తొకల ఉమారణి జనగామ అసెంబ్లీ కన్వీనర్ దండ్యాల లక్ష్మా రేడ్డి మహిళా మొర్చ జిల్లా అధ్యక్షురాలు ఈర్రి ఉమా సురేష్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న ఆలయ భూములకు ప్రహరీ గోడలు నిర్మాణం చేసి వాటిని రక్షించాలని ఆలయ అధికారులను డిమాండ్ చేశారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పోటీలో నిలబడి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అమలు కానీ ఆమీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఇచ్చి అన్ని హామీలు చేస్తున్నామని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా అవే డబ్బులతో లక్ష లోపు రుణమాఫీ చేసి మొత్తం ఇచ్చినట్టుగా ప్రచారం చేస్తూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు మండలంలొ తపస్ పల్లి రిజర్వాయర్ పూర్తిగా ఎండిపోయిందని రిజర్వాయర్ నింపకుండ ప్రభుత్వం తాత్కరం చేస్తుందని, వరి నార్లు పోసి 40 రోజులు గడుస్తున్నా నీళ్ల లేక నాట్లు వేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే తపస్ పల్లి రిజర్వాయర్ నింపి మండలం లోని అన్ని గ్రామాల చెరువులు నింపి ప్రజలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో మండల యువ మోర్చ అధ్యక్షులు సనాది కరుణాకర్, సోషియల్ మీడియా కన్వీనర్ పుట్ట కనకయ్య, ఉపా అధ్యక్షులు బ్రహమండ్లపల్లి బాబు, లీగల్ సెల్ మెరుగు శరత్, శక్తి కేంద్ర ఇన్చార్జి మేర్గు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.